


VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

నిజమైన వార్తలు • నిష్పక్షపాత విశ్లేషణ • ప్రజల పక్షాన అక్షరం

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 03 | బుధవారం 10 జూన్, 2026 | పేజీలు : 8 | వెల : 2/-



## బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పులపాలు చేశారు

-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపాటు
-తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 76 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి
-తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క

వార్త సాక్ష్యం: జనగామ జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన, నిర్మాణం పూర్తి చేసుకున్న 33/11 కేవీ సబ్ స్టేషన్లు, 132/33 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామంలో తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మరియు తెలంగాణ విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క శంకస్థాపన మరియు ప్రారంభోస్తవ కార్యక్రమం. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి, తెలంగాణ హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రు పాషా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర 2లో..

## జోరు వానను లెక్కచేయని రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు బస్సుల పంపిణీ



-హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం
-పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళా శక్తి సభ
-వర్షంలో తడుస్తూనే వేదికపైకి సీఎం రేవంత్, మంత్రులు
-మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సుల పంపిణీ
-స్వయం సహాయక సంఘాలకు చెక్కులు అందజేత

వార్త సాక్ష్యం: హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కార్యక్రమాలను కొనసాగించారు. మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'మహిళా శక్తి' మహాసభలో ఆయన పాల్గొన్నారు. కుండపోత వర్షంలోనూ తన సహచర మంత్రులతో కలిసి వేదికపైకి చేరుకున్న ముఖ్యమంత్రి, మహిళా స్వయం సహాయక సంఘాల కోసం కేటాయించిన 553 కొత్త ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు.సభ జరుగుతున్న సమయంలో నగరంలో భారీ వర్షం కురిసింది. అయినప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి 2లో..



## నల్లమల్లలో... పులి చర్మాల కేసులు ముగ్గురు ముద్దాయిలకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష

- 2014 సంవత్సరంలో ప్రకాశం జిల్లా ఐనుముకుల గ్రామంలో స్మగ్లర్ల నుంచి పులి చర్మలు స్వాధీనం
- ముగ్గురు ముద్దాయిలకు ఒక్కొక్కరికి 50 వేల చొప్పున జరిమానా విధింపు
- వన్యప్రాణ్లను వేటాడిన చంపిన శిక్ష తప్పదు
- ఆత్మకూరు ఫ్లైయింగ్ స్క్వాడ్ డిప్యూటీ రేంజ్ అధికారి తాహిర్

ఆత్మకూరు జూన్ 9 వార్త సాక్ష్యం

శ్రీశైలం- నాగార్జునసాగర్ నల్లమల్ల పెద్ద పులుల అభయరన్యంలో 2014 సంవత్సరం లో ఆత్మకూరు వన్యప్రాణి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్. ఆదేశాలతో ప్రకాశం జిల్లా దోర్నాల మండలం పరిధిలోని ఐనుముక్కల గ్రామానికి చెందిన గంగుమల విజయ్ బాబు, గంగు మల్ల చిట్టి బాబు, తోపాటు సిద్దాపురం గ్రామానికి చెందిన వేముల నాగేశ్వరావుల దగ్గర అటవీ శాఖ అధికారులు దాడులు నిర్వహించగా ఆ ముగ్గురు ముద్దాయిల నుంచి పులి చర్మాలు దొరకడంతో ఈనెల 8వ తేదీన మార్కాపురం 2లో..



## కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు

తెలంగాణ వడ్లకు డిమాండ్ లేదు..
పలు రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయి..
సౌర విద్యుత్ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి..

వార్త సాక్ష్యం: :కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ.. తెలంగాణలో సేకరించినంతా ధాన్యం సేకరించలేదని తెలిపారు. అలాంటి బీజేపీ నేతలు ఇక్కడ యాత్రలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రతిపక్షాలు చెప్పేవి అన్ని అబద్ధాలేనని మండిపడ్డారు. ధాన్యం విషయంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని పదిసార్లు కలిశామని తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని కోరామని.. కానీ కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదని ప్రశ్నించారు. 2లో..

## ప్రజా నమ్మకమే ఈ ప్రభుత్వ బలం..



మీడియా సమావేశంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

వార్త సాక్ష్యం: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తోందని, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' విజయవంతం కావడమే నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ జూలై 12 నాటికి పూర్తి కాబోతోందని వెల్లడించారు. 14 క్లస్టర్లలో వెల్లువెత్తిన జనసందోహం.. 24వేల పైచిలుకు దరఖాస్తులు.. పాలేరు నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా వర్గీకరించి, గత 25 నుండి 30 రోజులుగా 'ప్రజల వద్దకే ప్రభుత్వం' అనే నినాదంతో ప్రజా దర్బార్ నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. సోమవారంతో ఆఖరి విభాగం పూర్తయిందని, ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 25వేల మంది ప్రజలను తాను వ్యక్తిగతంగా కలిసి, వారి సమస్యలను స్వయంగా కళ్లారా చూసి, చెవులారా విన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్‌లో పట్టణ, 2లో..

## పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తాం



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

రైతులకు అందుబాటులో బ్యాంకింగ్ సేవలు..

దేశంలోనే 20 వేల కోట్ల రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం..

ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం సాధించే దిశగా రైతులు అడుగులు వేయాలి..

చెరువుమాదారం డిసిసిబి బ్యాంక్ బ్రాంచ్ ను ప్రారంభించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి

వార్త సాక్ష్యం: పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసి రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన వ్యవసాయ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో 2లో..

## నేడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



-ప్రజా అధినేతకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
-టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్న బాబు
-శ్రీశైల నియోజకవర్గం నుంచి శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్న

ఆత్మకూరు జూన్ 9 వార్త సాక్ష్యం:

రాయలసీమలోని అనంతపురం జిల్లా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా నేడు టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు స్నేహితులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను చేపడుతున్న 2లో..

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
బుధవారం 10 జూన్, 2026

## జోరు వానను లెక్కచేయని రేవంత్ రెడ్డి..

అనంతరం ఆయన జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన హైర్ ఛార్జీల చెక్కులను పంపిణీ చేశారు. 'ఇందిరా మహిళా శక్తి' వంటి వినూత్న పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పథకంలో భాగంగా మహిళా సంఘాలు కొనుగోలు చేసిన బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు (టీఎస్ఆర్టీసీ) లీజు ప్రాతిపదికన అందజేస్తారు.

## దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి

"కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందంటే అది రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీల దయాదాక్షిణ్యాల వల్లేమీ కాదు. నేను అంబర్‌పేట్, సికింద్రాబాద్ ప్రజల ఆశీస్సులతో ఢిల్లీకి వెళ్లాను. రేవంత్ రెడ్డికి సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. తెలంగాణ ప్రజలకు, నా నియోజకవర్గానికి, నా పార్టీకి మాత్రమే నేను జవాబుదారీని" అని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. "రేవంత్ రెడ్డికి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి. ప్రెస్ క్లబ్ అయినా సరే లేదా అమరవీరుల స్తూపం ముందైనా సరే నేను చర్చకు సిద్ధం" అని ప్రకటించారు. తాను తెలంగాణకు రావాల్సిన ఏ ఒక్క ప్రాజెక్టునైనా అడ్డుకున్నానని నిరూపిస్తే తక్షణమే రాజీనామా చేస్తానని, దీనిపై సీనియర్ జర్నలిస్టులతో ఒక కమిటీని వేసి విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు, మెట్రో ఫేజ్-2 పై సీఎం చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. తుమ్మిడిహట్టి అపాయింట్‌మెంట్ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ఆధారాలు లేని ఆరోపణలు మానేసి, పద్ధతిగా అధికారికంగా అపాయింట్‌మెంట్ కోరాలని సూచించారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ అవినీతి, తప్పుడు నిర్వహణతో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేశాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## హైదరాబాద్ లో భారీ వర్షం...

వార్త సాక్ష్యం

నైరుతి రుతుపవనాల ఆగమనానికి ముందే తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తగా, రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, మంగళవారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం కూడా వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఇదే తరహా వాతావరణం కొనసాగనుంది. వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఈ వర్షాలు కురుస్తున్నాయి. ఇవి వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న భాగ్యనగరవాసులకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఉపశమనం కలిగించింది. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన కుండపోత వాన కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, మియాపూర్, హైటెక్ సిటీ, చందానగర్, ముషీరాబాద్, లక్డీకాపూల్, సరూర్‌నగర్, కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, ట్యాంక్ బండ్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, బాగ్ లింగంపల్లి, రాంనగర్ సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయి, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

## నల్లమల్లలో... పులి చర్మాల కేసులు ముగ్గురు ముద్దాయిలకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష

ఈనెల 8వ తేదీన మార్కాపురం జిల్లా జడ్జి సంచలనమైన తీర్పు ఇచ్చారు పులి చర్మాల కేసులు పట్టుబడిన ముగ్గురు నిందితులకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష ఒక్కొక్కరికి 50 వేల చొప్పున జరిమానా విధించడం జరిగిందని ఆత్మకూరు ఫ్లాయింగ్ స్క్వాడ్ ఇంచార్జి డిప్యూటీ రేంజ్ అధికారి తాహిర్ మంగళవారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి తాహిర్ మాట్లాడుతూ ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో ఆదేశాలతో ముగ్గురు ముద్దాయిలకు మార్కాపురం జిల్లా న్యాయస్థానం తీర్పు ఇవ్వడం సంచలనం రేపిందని అన్నారు అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడిన, చంపిన అటవీ హక్కు చట్టాలను కఠినంగా అమలు చేసి స్మగ్లర్లకు వేటగాళ్లకు, తగిన శిక్ష పడక తప్పదని మీడియా సమక్షంలో ప్రజలకు తెలియజేశారు.

## నేడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘం టిడిపి శ్రీశైల మైనార్టీ యువ నాయకుడు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్న లు మంగళవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆత్మకూరు టిడిపి మైనార్టీ యువ నాయకుడు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్న మాట్లాడుతూ రెండు రాష్ట్రాల తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి నిదర్శనం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అని కొనియాడారు ఒకవైపు సినీ పరిశ్రమ రంగంలో ప్రజల అభిమానం చాటుకొని మరోవైపు నియోజకవర్గ ప్రజలకు రాజకీయంగా సేవలందిస్తూ తనదైన శైలిలో హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నందమూరి కుటుంబం అంటేనే ఆంధ్ర ప్రజల అభిమానం అని చెప్పవచ్చు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రజల క్షేమం కోసం నిరంతరం రాజకీయ సేవ కుటుంబంగా ముందుకు వెళ్తున్న నేపథ్యంలో నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపడతారని గుర్తు చేశారు శ్రీశైలం నియోజకవర్గ ప్రజల నుంచి హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు జన్మదిన వేడుకలు తెలియజేయడం ఎంతో అభినందదాయకమని కొనియాడారు.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పులపాలు చేశారు

భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, దొంతి మాధవ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, కుడా చైర్మన్, డిసిసి అధ్యక్షులు, హనుమకొండ జిల్లా ఇనుగాల వెంకట్రాం రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు, జనగామ జిల్లా లకావత్ ధన్వంతి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా కలెక్టర్, హనుమకొండ చాహత్ బాచ్ పాయ్, సియండి ట్రాన్స్‌కో డి. కృష్ణ భాస్కర్, సియండి టీజీఎన్‌పిడిసిఎల్, వరంగల్ కర్నాటి వరుణ్ రెడ్డి, కమీషనర్ ఆఫ్ పోలీసు, వరంగల్ సన్ ప్రీత్ సింగ్, డిసిపి జనగామ బి.రాజ మహేంద్ర నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ, జనగామ, ఛైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ (స్టేషన్) మునిసిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఘన్పూర్ (స్టేషన్), ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవస్థానం, ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, పల్లగుట్ట గ్రామం, సర్పంచి, ఎనగందుల నర్సింహా రెడ్డి, సాగరం సర్పంచి, మమత చేతన్, కొండాపూర్ సర్పంచి, గుగులోత్ దేవేందర్, కుర్చపల్లి సర్పంచి, బైకాని రాజు, నష్కల్ సర్పంచి రాజుతో కలిసి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. అనంతరం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో రూ.60.62 కోట్ల వ్యయంతో చేపట్టిన నూతన విద్యుత్ సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం (60,838) మంది వినియోగదారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 132/33 కేవీ పీచర సబ్ స్టేషన్ -- రూ. 43.92 కోట్లు, వేలేరు మండలంలోని పీచరలో 2ఇ10/16 ఎంవీఏ సామర్థ్యంతో నిర్మించిన 132/33 కేవీ సబ్ స్టేషన్‌ను, 33/11 కేవీ కొండాపూర్ సబ్ స్టేషన్ -- రూ.2.50 కోట్లు, 33/11 కేవీ సాగరం సబ్ స్టేషన్ -- రూ.2.29 కోట్లు, 33/11 కేవీ కుర్చపల్లి సబ్ స్టేషన్ -- రూ.2.25 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే చిల్పూర్ మండల పరిధిలో రూ. 9.66 కోట్ల వ్యయంతో మూడు నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి, పల్లగుట్ట 33/11 కేవీ సబ్ స్టేషన్ -- రూ. 3.25 కోట్లు, లింగంపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ -- రూ. 2.81 కోట్లు, నష్కల్ 33/11 కేవీ సబ్ స్టేషన్ -- రూ. 3.60 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనుల శిలాఫలకాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. తదనంతరం ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు కేటాయించిన రైతు సేవా కేంద్రం స్టాల్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం సభా వేదికపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఈ ప్రాంతం ఒకప్పుడు వలసలకు నిలయంగా ఉండేదని పేర్కొన్నారు. ఆ పరిస్థితులను మార్చేందుకు ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఏ ప్రాంతంలో నీరు ప్రవహించాలన్నా విద్యుత్ అవసరమేనని స్పష్టం చేశారు. అందుకే విద్యుత్ వ్యవస్థను నిరంతరం ఆధునీకరిస్తూ, అవసరాలకు అనుగుణంగా నవీకరణ చేస్తూ అనేక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శంకుస్థాపనలు చేస్తోందని వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల క్షేమం కోసం ప్రభుత్వ పరంగా అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని, ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు, బీఆర్ఎస్, బీజేపీలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పులపాలు చేశారు డిస్కంలను ముంచేసి, ఇప్పుడు కల్లాల్లోకి వస్తామనడం సిగ్గుచేటు రాష్ట్రం కొంటున్న ధాన్యాన్ని కేంద్రం ఎఫ్‌సీఐ ద్వారా ఎందుకు కొనడం లేదు? హరీష్ రావు రోజుకో అబద్ధాన్ని సృష్టిస్తూ వార్తల్లో ఉండాలని చూస్తున్నారు. నిరంతరం ప్రజల కోసమే పనిచేసే ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం'. త్వరలోనే కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల ఉచిత బీమా. రాష్ట్రంలో ఒకే విడతలో రూ. 22 వేల కోట్ల రైతు రుణమాఫీ. రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి రూ. 60 కోట్లతో విద్యుత్ పనులు బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై రైతులను, ప్రజలను వంచిస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం పల్లగుట్ట గ్రామంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం చేస్తోన్న రికార్డు స్థాయి ధాన్యపు కొనుగోళ్లు, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని నిప్పులు చెరిగారు. రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి.. రాష్ట్రాన్ని దోపిడీ చేశారు! గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్ర సంపదను, వనరులను విచ్చలవిడిగా దోపిడీ చేసిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. "ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచేసి వెళ్లారు. ఆ పాపానికి ఇప్పుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ. 76 వేల కోట్ల రూపాయలను అసలు, వడ్డీల రూపంలో బ్యాంకులకు కట్టాల్సి వస్తోంది. ఆ అప్పులే లేకపోయి ఉంటే ఈ రూ. 76 వేల కోట్లను ప్రజల సంక్షేమానికి అందించి రాష్ట్ర దశ, దిశ మార్చేవాళ్లం" అని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల సొమ్మంతా గత పాలకుల ఇళ్లకే పోయిందని, అందుకే పదేళ్లలో పేదలకు సన్నబియ్యం గానీ, ఇందిరమ్మ ఇళ్లు గానీ ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. డిస్కంలను ముంచేసింది మీరు కాదా?: బీఆర్ఎస్‌కు సూటి ప్రశ్న పదేళ్ల పాటు ఉచిత కరెంట్ ఇస్తున్నామని బీఆర్ఎస్ నేతలు గప్పాలు కొట్టుకున్నారే తప్ప, డిస్కంలకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా వాటిని అప్పుల పాలు చేశారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. "మీరు చేసిన తప్పుల వల్ల డిస్కంలు ఆదాయం లేక, క్వాలిటీ పవర్ ఇవ్వలేక ఇబ్బంది పడ్డాయి. కానీ, మా ప్రభుత్వం వచ్చాక రైతులు కట్టాల్సిన రూ. 14 వేల కోట్లను, పేదల ఉచిత కరెంట్ (గృహజ్యోతి) బిల్లు రూ. 5 వేల కోట్లను.. మొత్తంగా రూ. 19 వేల కోట్లను ప్రతి నెల ఆర్థిక శాఖ ద్వారా నేరుగా డిస్కంలకు చెల్లిస్తూ క్వాలిటీ పవర్ ఇస్తున్నాం. దీనిపై కూడా అభాండాలు వేయడం బీఆర్ఎస్ దిగజారుడుతనానికి నిదర్శనం" అని స్పష్టం చేశారు.

హరీష్ రావు రోజుకో అబద్ధాన్ని సృష్టిస్తున్నారు!

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా క్యాబినెట్ రోజుకు 18 గంటలు ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తుంటే.. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీష్ రావు కేవలం వార్తల్లో ఉండటం కోసం రోజుకొక అబద్ధపు వార్తను సృష్టిస్తున్నారు. గాలి కబుర్లు పోగేసి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలుతున్నారు. అధికారం పోయిందనే తట్టుకోలేక కట్టుకథలు అల్లుతున్నారు" అని హరీష్ రావుపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతులను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసిన బీజేపీ!

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కూడా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రైతులను కార్పొరేట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీద వదిలేయాలని కేంద్రం చూస్తోందని ఆరోపించారు. "మద్దతు ధర (మీఎస్పా) ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. మరి రాష్ట్రాలు కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని ఎఫ్ సి ఐ (ఫీజ×) ద్వారా ఎందుకు సేకరించడం లేదు? గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఎఫ్‌సీఐ ద్వారా కేంద్రమే కొనుగోలు చేసేది. ఇప్పుడెందుకు ఆ వ్యవస్థను నిర్వీర్యం చేశారు?" అని సూటిగా ప్రశ్నించారు. కేంద్రం కొన్నా, కొనకపోయినా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రమను గౌరవిస్తూ చివరి ధాన్యపు గింజ వరకూ కొంటుందని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా మద్దతు ధరతో మొక్కజొన్నలు కొంటున్నారా అని ప్రశ్నించిన ఆయన, కేవలం తెలంగాణలోనే మొక్కజొన్నను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసిందని గుర్తు చేశారు.

'తగుదునమ్మా' అంటూ కల్లాల్లోకి వస్తారా?

రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 72.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుంటే.. 'తగుదునమ్మా' అంటూ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కల్లాల్లోకి వస్తాం, రైతుల కన్నీళ్లు తుడుస్తాం అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "ఇన్ని రోజులు మీరెక్కడికి పోయారు? వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేసిన చరిత్ర మా కాంగ్రెస్ ప్రభుత్వానిది" అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఒకే విడతలో రూ. 22 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత తమదేనని, విమర్శలు మాని దమ్ముంటే కేంద్రం చేత ధాన్యం కొనుగోలు చేయించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.

పేదల గృహనిర్మాణానికి పెద్దపీట

గత ప్రభుత్వం 'డబుల్ బెడ్‌రూమ్' పేరుతో పేదలను వంచించిందని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, తొలి విడతగా రూ. 22,500 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికి అదనంగా మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఇల్లే లేని నిరుపేద కుటుంబం ఉండకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు.

# ప్రజా నమ్మకమే ఈ ప్రభుత్వ బలం

ఈ ప్రజా దర్బార్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి మొత్తం 24వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 11,000 అర్జీలు, ఆసరా పింఛన్ల కోసం 5,200 అర్జీలు అందినట్లు వివరించారు. అలాగే గృహజ్యోతి పథకం దరఖాస్తులతో పాటు అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, తాగునీరు వంటి స్థానిక సమస్యలపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున వినతులు సమర్పించారని చెప్పారు. భూ భారతి చట్టంతో సాదాబైనామాల సమస్యకు శాశ్వత పరిష్కారం.. గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చే ముందు సాదాబైనామాల అప్‌లోడ్‌కు అవకాశం ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో చేర్చకుండా రైతులను గాలికి వదిలేసిందని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 9,26,000 సాదాబైనామా దరఖాస్తుల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రి మండలి నిబంధనలను సవరించిందని తెలిపారు. గతంలో భూమి అమ్మిన వారి సమ్మతి కూడా కావాలనే నిబంధన ఉండేదని, కానీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అమ్మిన వారి సమ్మతి అవసరం లేకుండా నిబంధనలు మార్చామన్నారు. ఇప్పటికే ఐదున్నర లక్షల దరఖాస్తులను గుర్తించి నోటీసులు ఇచ్చామని, మిగిలిన వాటికి మరో 15 రోజుల్లో నోటీసుల ప్రక్రియ పూర్తవుతుందని, చట్టప్రకారం 30 రోజుల నోటీసు గడువు తర్వాత అర్హులైన అన్ని సాదాబైనామాలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

**ఆధునిక డిజిటల్ సర్వే.. సాగులో ఉన్న వారికే భూమి పట్టాలు..**

తరతరాలుగా భూమి సాగులో ఉన్నా పట్టా పుస్తకాలు రావట్లేదని ఆవేదన చెందుతున్న రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి ఆధునిక భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం (కాకరవాయి) గ్రామంలో ఇప్పటికే ఈ సర్వే విజయవంతంగా పూర్తయిందన్నారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న వారికే పట్టా పుస్తకాలు ఇస్తూ, లేని వారివి రద్దు చేసే చట్టాన్ని తెచ్చామని, ప్రజా దర్బార్‌లో వచ్చిన 4,300 భూ సమస్యల దరఖాస్తుల్లో దాదాపు 2,300 అప్లికేషన్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా త్వరలోనే పరిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ అవసరాల కోసం కొంత భూమి సేకరిస్తే ఆ సర్వే నెంబర్ మొత్తం నిషేధిత జాబితాలో పెట్టే పాత విధానాన్ని సవరించి, పట్టా భూములను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను దాదాపు పూర్తి చేశామన్నారు.

**నిర్ణీత కాలపరిమితిలోగా గృహాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు..**

ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి అధికారుల యంత్రాంగాన్ని విభజించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కనీసం 45 రోజుల సమయం పడుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన వారి దరఖాస్తులను విడతలవారీగా అందజేస్తామని, అలాగే ఇళ్ల స్థలాల కోసం 1,500 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించామని, ఎక్కడైతే నివాసానికి యోగ్యమైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో వాటిని సేకరించి రాబోయే కొద్ది రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

# పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తాం

పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసి రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన వ్యవసాయ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) శాఖను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో డీసీసీబీ బ్యాంకు శాఖ ఉండాలనే ఉద్దేశ్యంతో చెరువు మాదారం గ్రామంలో నూతన సహకార బ్యాంకు శాఖను ప్రారంభించామని తెలిపారు. సహకార బ్యాంకులు రైతులకు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజలందరికీ మెరుగైన ఆర్థిక సేవలు అందిస్తున్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో సాగునీటి వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, ఇక్కడ అన్ని విధాలుగా కష్టపడే రైతులు నివసిస్తున్నారని అన్నారు. పాలేరుకు ఉన్న నీటి సౌకర్యం తెలంగాణ రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి లేదని తెలిపారు. నిజాం హయాంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్, కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో నిర్మితమైన నాగార్జునసాగర్, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పూర్తవుతున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు పాలేరు ప్రాంతాన్ని మరింత సస్యశ్యామలం చేస్తాయని పేర్కొన్నారు. కొండలను దాటుకుంటూ సొరంగాల ద్వారా గోదావరి జలాలు పాలేరు వైపు అడుగులు వేస్తున్నాయని తెలిపారు. కాలువలు, టన్నెల్ నిర్మాణాలపై గత పాలకులు నిర్ణయాలు తీసుకోకుండా పనులను పెండింగ్‌లో ఉంచారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ డిమాండ్ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టుకు అదనంగా 4,800 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు రావాలంటే జూలూరుపాడు టన్నెల్ పూర్తి కావాలని, ఆ పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్ యాతాలకుంట టన్నెల్ పనులు ఇటీవల పూర్తయ్యాయని, జూలూరుపాడు టన్నెల్‌ను కూడా ఏడాది వ్యవధిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు లక్ష కోట్ల రూపాయలు జమ చేశామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒకే సంవత్సరం లో 20 వేల కోట్ల రుణమాఫీ జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మాత్రమే అది సాధ్యమైందన్నారు. ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ రూ.20 వేల కోట్ల రుణమాఫీ, దేశంలో అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. మొక్కజొన్న, జొన్నల వంటి పంటలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా కొంతమంది రైతులు తెలంగాణకు వచ్చి తమ పంటలను విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. డీజిల్, యూరియా సరఫరాలో జాతీయ స్థాయిలో సమస్యలు ఎదురైనప్పటికీ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ స్థాయిలో కొనుగోలు చేయలేదని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతు సమస్యలను ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తున్నాయని విమర్శించారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

-మండల వ్యవసాయ శాఖ అధికారిని కే. హేమలత

ఆత్మకూరు జూన్ 9 వార్త సాక్ష్యం





మంగళవారం పట్టణంలోని మండల వ్యవసాయ శాఖ అధికారిని కే. హేమలత ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాప్ లను ఆకస్మిక తనిఖీ చేశారు అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేస్తే తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు ముందుగా వసుంధర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్ దుకాణంలో రైతులకు యూరియా, డిఏపి,పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండలం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు మండలంలో ఎరువుల దుకాణ యజమానులు రైతులకు అధిక ధరలకు ఎరువులను విక్రయించినచో శాఖ పరమైన చర్యలు తప్పవని తెలిపారు. రైతులు ఒకే షాపులో యూరియా మరియు డిఏపి ఎరువులు తీసుకోవాలనే నిబంధన లేదని తమకు నచ్చిన ఎరువుల దుకాణాలలో కావాల్సిన ఎరువులను తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ పాల్గొన్నార్లు

## అక్రమ లే అవుట్లపై కఠిన చర్యలు

-అనుమతి లేని వెంచర్లను ఉపేక్షించం...
-స్థలాలు కొనుగోలు ముందు ధృవీకరణ తప్పనిసరి...
-ప్రజలను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు:...
- ఎమ్మెల్యే మాలకొండయ్య



జూన్ 9 వార్త సాక్ష్యం

చీరాల నియోజకవర్గంలో అనుమతి లేకుండా అభివృద్ధి చేస్తున్న లే అవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హెచ్చరించారు. అక్రమ లే అవుట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు స్థలాలు కొనుగోలు చేసే ముందు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. చీరాల: రక్షణ న్యూస్.. చీరాల నియోజకవర్గ పరిధిలో అనుమతి లేకుండా అభివృద్ధి చేస్తున్న లే అవుట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య స్పష్టం చేశారు. పట్టణాభివృద్ధి, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని లే అవుట్లు ప్రభుత్వ నిబంధనలకు ుగుణంగా సంబంధిత శాఖల అనుమతులతోనే చేపట్టాలని పేర్కొన్నారు. ఇటీవల చీరాల పరిసర ప్రాంతాల్లో అక్రమ లే అవుట్లు పెరుగుతున్నాయనే ర్యాదుల నేపథ్యంలో అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అనుమతులు లేకుండా స్థలాల విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు స్థలాలు కొనుగోలు చేసే ముందు సంబంధిత శాఖల నుంచి లే అవుట్లకు అనుమతులు ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనుమతి లేని లే అవుట్లలో స్థలాలు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో చట్టపరమైన, మౌలిక వసతుల సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజలను మోసం చేసే రియల్ ఎస్టేట్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ లే అవుట్ల అభివృద్ధిని వెంటనే నిలిపివేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రాల అభివృద్ధి ప్రణాళికలకు అనుగుణంగా మాత్రమే లే అవుట్లు ఉండాలని, పట్టణ విస్తరణలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ నిర్మాణాలు, అనధికారిక లే అవుట్లను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో షైక్ రియాజ్, తహసీల్దార్ కె. గోపికృష్ణ, అర్బన్ డెవలప్మెంట్ అధికారి మధు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్నదానం కాంట్రాక్టు ఉద్యోగి విధుల నుండి తొలగింపు

శ్రీశైలం జూన్ 9 వార్త సాక్ష్యం





శ్రీశైలం దేవస్థానంలో అన్నదాన వితరణ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగి యు.కాశయ్యను తొలగిస్తూ శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు ఉత్తర్వులను జారీ చేశారు. విధుల పట్ల అలసత్వం వ్యవహరిస్తున్న తీరుపై అన్నదాన వితరణ విభాగం అధికారులు ఉన్నతాధికారికి ఫిర్యాదులు చేయడం జరిగింది.విధులకు మొక్కుబడిగా వస్తు వెళ్ళిపోతుండడంతో పలుమార్లు సంబంధిత విభాగం అధికారులు హెచ్చరించిన మార్పు రాకపోవడంతో కాంట్రాక్టు ఉద్యోగి తీరును ఉన్నతాధికారికి తెలియపరిచారు. తదుపరి కాంట్రాక్టు ఉద్యోగిని సంజాయిషు కోరుతూ లేఖని కూడా ఇవ్వడం జరిగిందని తెలుస్తుంది. విధులకు కేవలం తంబు వేసేందుకు మాత్రమే వస్తూ సంబంధిత అధికారులతో వాగ్ వివాదానికి దిగడం పరిపాటిగా మారింది.విధులకు సక్రమంగా హాజరు కావాలని అధికారులు హెచ్చరిస్తే పలుకుబడిని ఉపయోగించి రాజకీయ నాయకులతో సిఫారసులకు పాల్పడుతున్నాడని విశ్వసినియ సమాచారం. గతంలో కూడా ఈ కాంట్రాక్టు ఉద్యోగి అనేక రకమైన వివాదాల్లో ఉన్నాడన్న ఆరోపణలు కూడా ఆ లేఖలో పేర్కొన్నారు. గతంలో లడ్డు ప్రసాదం కౌంటర్లో విధులు నిర్వహించినప్పుడు పలుమార్లు భక్తులను కూడా ఇబ్బంది పెట్టడంతో స్వయానా భక్తులు కూడా దేవస్థానం కు ఫిర్యాదులు అందజేసినట్లు ఆ లేఖలో పేర్కొనడం జరిగింది. కాంట్రాక్ట్ ఉద్యోగి వ్యవహరిస్తున్న తీరుపై దేవస్థానం యొక్క ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేందుకు గాను కాంట్రాక్ట్ ఉద్యోగిపై చర్యలు తీసుకోవడం జరిగినట్లు తెలుస్తుంది.

## ఋషులు మనకందించిన జ్ఞాన భాండాగారాలు పురాణాలు

-ఖానాపూర్ లో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు
-డాక్టర్ మల్లు వెంకట రెడ్డి తి.తి.దే

కర్నూలు జూన్ 9 వార్త సాక్ష్యం





పురాణాలు కాలక్షేపానికై వచ్చిన కథల సమాహారం కాదు. ధర్మం, నీతి, ఆధ్యాత్మికత, చరిత్ర, సంస్కృతి, ప్రకృతివిజ్ఞానం వంటి అనేక అంశాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అందించిన జ్ఞాననిధులని, ఋషులు తమ అనుభవం, తపస్సు, దూరదృష్టితో సృష్టించిన ఈ పురాణాలు భారతీయ సంస్కృతికి అమూల్యమైన వారసత్వమని,"ఋషులు మనకందించిన జ్ఞాన భాండాగారాలే పురాణాలు; అవి ధర్మం, సంస్కృతి, జీవన విలువలకు దివ్య మార్గదర్శకాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గూడూరు మండలం, ఖానాపూర్ గ్రామంలో వెలసిన శివాలయం నందు ధార్మిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం స్థానిక భజన మండలిచేసిన భజన కార్యక్రమం, డమాం జగదీశ్ శ్రీమద్రామాయణంపై చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు మద్దిలేటి, యు.ఈరన్న, యు.చిన్న రాముడు, చదువులన్న, జయరాములు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పై ధరల బారాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలోరాస్తారోకో

పాములపాడు జూన్ 9 వార్త సాక్ష్యం



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్. డీజిల్. గ్యాస్ ఎరువులధరలు తగ్గించాలని ప్రజలపై వేస్తున్న పన్నుల బారాలు తగ్గించాలని సిపిఎం సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం పాములపాడు పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమానికి ఎస్ బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి. స్వామన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు, ప్రజా సంఘాల నాయకులు నల్లమల్ల అబ్రహం, మాట్లాడుతూ కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వం ప్రజల పైన భారాలు వేయడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయిన వెంటనే గ్యాస్ ధరలు పెంచడం నాలుగు సార్లు పెట్రోలు డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని వేసి నడ్డి విరిచారని ఆవేదన వ్యక్తం చేశారు మన రాష్ట్రంలోని కృష్ణ గోదావరి బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న చమురును గుజరాత్ మహారాష్ట్రలకు తరలించి అక్కడి నుండి దేశమంతటా అమ్ముకునేందుకు రిలయన్స్ లాంటి బడా కంపెనీలకు ఆస్తులు పెంచేందుకు కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వలు ఉన్నాయని విమర్శించారు కేజీ బెసిన్ లో ఉత్పత్తి అవుతున్న గ్యాస్ ఆయిల్ లో 50 శాతం వాటా రాష్ట్రానికి రావాలని దీనిని సాధించడం ద్వారా పెట్రోలు డీజిల్ తక్కువ ధరకు ప్రజలకు అందించవచ్చు అని వారు అన్నారు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ పైన వేస్తున్న పన్నును తగ్గించడం ద్వారా కూడా ప్రజలకు తక్కువ ధరకు పెట్రోల్ డీజిల్ అందించవచ్చని అన్నారు కేంద్రంలో ఉండే నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం కాకుండా కార్పొరేట్ బడా సంస్థల జేబులు నింపేందుకు వారికి ఊడిగం చేసినందుకే అని అలాగే అమెరికా ట్రంప్ మెప్పు పొందేందుకు చూస్తున్నారని విమర్శించారు ఓ పక్క వ్యవసాయానికి ఇచ్చే సబ్సిడీలను కేంద్ర ప్రభుత్వం కత్తిరిస్తూ ఎరువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు సూక్ష్మ పోషకాల ఎరువులపై 50 కిలోల బస్తాకు 300 నుంచి 600 రూపాయల వరకు పెంచిందనీ ఆరోపించారు మరోవైపు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదనీ వ్యవసాయ ఖర్చులు పెరిగి రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు లేదని విమర్శించారు పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని రైతులకు ఇచ్చే సబ్సిడీనీ పెంచాలని వారు డిమాండ్ చేశారు ప్రజలపై వేసిన పెట్రోలు డీజీలు గ్యాస్ ఎరువుల ధరలు తగ్గించకుంటే కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం గట్టిగా చెబుతారని వారు హెచ్చరించారు ప్రజలపై వేసిన పన్నుల బారాలకు వ్యతిరేకంగ ప్రజలు పోరాటాల కు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ నాయకులు ఎస్ ఆర్ రమణ బాల యేసు జయరాజు పురుషోత్తం ఏసేపు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నందికొట్కూరు నక్షత్ర హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

-డాక్టర్ తేనే సుధాకర్ ఆధ్వర్యంలో ప్రారంభం
-ఆరోగ్య వంతమైన పిల్లలే మన భవిషత్తు లక్ష్యం
- ప్రాథమిక చికిత్స లేని పేద చిన్నారుల ఆరోగ్యమే మహాభాగ్యం
-వైద్యాన్ని ఉచితం గా అందించే నక్షత్ర యాజమాన్యం సేవలు అభినందనీయం

నందికొట్కూరు,జూన్ 9 వార్త సాక్ష్యం






పట్టణం లోని శివ శంకర్ టాకీస్ దగ్గరలో నూతనంగా ప్రారంభమైన నక్షత్ర హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ తేనే సుధాకర్ ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాలలో పేద ప్రజల చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా ఖరీదైన వైద్య రంగంలో తన వంతు సహాయంగా ఖరీదైన వైద్యాన్ని నోచుకోలేని పేద ప్రజల చిన్నారుల ఆరోగ్య మెరుగుకై గ్రామ గ్రామాన నక్షత్ర హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నందికొట్కూరు నక్షత్ర ప్రైవేటు వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ తేనే సుధాకర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు మొదలుకొని 18 సంవత్సరాల లోపు పిల్లలకి వైద్యం అందిస్తూ చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఆశయంగా పెట్టుకున్నామని అన్నారు రాబోయే వర్షాకాలంలో తలెత్తే అనారోగ్యాల పట్ల చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, ముందుకు నడుస్తున్న నక్షత్ర హాస్పిటల్ యజమాన్యానికి వైద్యం అందిన చిన్నారుల తల్లిదండ్రుల ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశిస్తూ. సమాజం పట్ల బాధ్యతగా తన వంతు సాయాన్ని అందించే వారిని గుర్తించాలని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన గ్రామాలలో ప్రజలు నక్షత్ర హాస్పిటల్ యజమాన్యం పట్ల ప్రశంసలు కురిపించారు. వైద్యం ఖరీదైన ఈ కాలంలో తమ పిల్లల కొరకై ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన నక్షత్ర హాస్పిటల్ ఎన్నో గొప్ప కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు ఎంతమంది పసిప్రాణాలకు అండగా నిలిచిన నక్షత్ర హాస్పిటల్ నందికొట్కూరు ప్రాంత ప్రజలు డాక్టర్ తేనే సుధాకర్ అందిస్తున్న సేవలపై గ్రామీణ పట్టణ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు

వార్త సాక్ష్యం

బుధవారం 10 జూన్, 2026

# ఆత్మకూరులో ప్రజలపై ధరలబారాలకు వ్యతిరేకిస్తూ రాస్తారోకో : వామపక్షాలు






-పెద్ద ఎత్తున తరలివచ్చిన సిపిఐ సిపిఎం పార్టీ కార్మిక నేతలు

ఆత్మకూరు జూన్ 9 వార్త సాక్ష్యం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్. డీజిల్. గ్యాస్ ధరలు తగ్గించాలని ప్రజలపై వేస్తున్న పన్నుల బారాలు తగ్గించాలని సిపిఎం, సిపిఐ, పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్, సిపిఐ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్, సిపిఎం పార్టీ పట్టణ సీనియర్ నాయకులు ఏం రజాక్, మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వం ప్రజల పైన భారాలు వేయడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయిన వెంటనే గ్యాస్ ధరలు పెంచడం నాలుగు సార్లు పెట్రోలు డీజిల్ ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని వేశారని అన్నారు మన రాష్ట్రంలోని కృష్ణ గోదావరి బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న చమురును గుజరాత్ మహారాష్ట్రలకు తరలించి అక్కడి నుండి దేశమంతటా అమ్ముకునేందుకు రిలయన్స్ లాంటి కంపెనీల ఆస్తులు పెంచేందుకు కేంద్రం లో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వలు ఉన్నాయని విమర్శించారు కేజీ బెసిన్ లో ఉత్పత్తి అవుతున్న గ్యాస్ ఆయిల్ లో 50 శాతం వాటా రాష్ట్రానికి రావాలని దీనిని సాధించడం ద్వారా పెట్రోలు డీజిల్ తక్కువ ధరకు ప్రజలకు అందించవచ్చు అని వారు అన్నారు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ పైన వేస్తున్న పన్నును తగ్గించడం ద్వారా కూడా ప్రజలకు తక్కువ ధరకు పెట్రోల్ డీజిల్ అందించవచ్చని అన్నారు కేంద్రంలో ఉండే నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం కాకుండా కార్పొరేట్ సంస్థల జేబులు నింపేందుకు అమెరికా ట్రంప్ మెప్పు పొందేందుకు చూస్తున్నారని విమర్శించారు ప్రజలపై వేసిన పెట్రోలు డీజీలు గ్యాస్ ధరలు తగ్గించకుంటే కేంద్రం నుండి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు ప్రజలపై వేసిన ఈ భారానికి వ్యతిరేకంగ ప్రజలు పోరాటాల కు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి దూద్ పీరా, హమాలి యూనియన్ అధ్యక్షుడు ఎస్ చాంద్ బాషా, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఇస్మాయిల్ జబివుల్ల,సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్,ఏ సురేంద్ర,వీరన్న, సద్దాం హుస్సేన్, మా భాష,చందా వారి వెంకటేశ్వర్లు, పాల శివుడు, ఏ. కిరణ్,బి ఎస్ వలి, ముర్తుజా,నూర్, ప్రతాప్, మహమ్మద్,సామేలు, ఎన్ ఎఫ్ డబ్ల్యా నాయకురాలు డి ముర్తుజాభి, బి కే ఎం యు అధ్యక్షుడు అన్వర్ భాష, ఎం శివ నారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు గడ్డం సురేష్, మోటర్ వర్కర్స్ యూనియన్ సభ్యులు వలి, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బాలుర వసతి గృహాలలో మీ పిల్లల్ని చేర్పించండి

-జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు

-ఆత్మకూరు సాంఘిక సంక్షేమ శాఖ సహాయ అధికారి బట్టు అంకన్న

పాములపాడు జూన్ 9 వార్త సాక్ష్యం





సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం పాములపాడు మండల పరిధిలోని మిట్ట కందాల, మద్దూరు, గ్రామాలలో డివిఎంసి మెంబర్ నాగరాజు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బట్టు అంకన్న మాట్లాడుతూ వెలుగోడు మండలం వేల్పనూరు ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశం పొందిన విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించబడునని వసతి గృహమునందు విశాలమైన గదులు కలిగి విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించబడును స్కూల్ నందు ఇవ్వబడిన ప్రాజెక్టు వర్కులు హోంవర్కు వ్యక్తిగత శ్రద్ధ వహించి విద్యార్థులకు చేయించబడునని ఉదయం ప్రార్థన యోగతో ప్రారంభమై సాయంత్రం ఆటలతో ముగించబడునని వారన్నారు. సెలవు దినములలో విద్యార్థులకు వారాంతం పరీక్షతో పాటు చిత్రలేఖనం వ్యాసరచన ఆటల పోటీలు నిర్వహించబడునని ప్రభుత్వం వారిచే ఏర్పాటు చేయబడిన మెను ప్రకారం వేడివేడి సన్న బియ్యంతో భోజన సదుపాయం కల్పించబడునని ఉదయం అల్పాహారంతో భాగంగా వారంలో పులిహోర ఇడ్లీ పొంగల్ పూరి వేరుశనగ చిక్కి రోజు ఉదయం పాలు ఇవ్వబడును మెనగా మరియు రోజు ఉదయం పాలు ఇవ్వబడును సాయంత్రం స్నాక్స్ లో భాగంగా వారంలో సెనగలు అలసందలు మరమరాలు బఠానీలు రవ్వ కేసరి సేమియా పాయసం మెనూ గా ఇవ్వబడును కనుక ప్రతి ఒక్కరు మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బట్టు అంకన్న విద్యార్థిని తల్లిదండ్రులకు ఇంటింటికి తిరుగుతూ వసతి సంక్షేమ గృహాలలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్యార్థులకు వివరించారు

# రోడ్డు ప్రమాదాల పై బాపట్లలో కీలక సమీక్ష

-ప్రమాదాలను 25 శాతం తగ్గించడమే లక్ష్యం

-హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: ఎస్పీ ఉమామహేశ్వర్

-బ్లాక్‌స్పాట్ల వద్ద భద్రతా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు

జూన్ 9 వార్త సాక్ష్యం బాపట్ల:-

బాపట్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను 25 శాతం మేర తగ్గించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ బి . ఉమామహేశ్వర అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వి తో కలిసి నిర్వహించిన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో ప్రమాదాల నియంత్రణ, హెల్మెట్ వినియోగం, బ్లాక్‌స్పాట్ల అభివృద్ధి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి బాపట్ల జిల్లా ఎస్పీ బి . ఉమామహేశ్వర సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఐఏఎస్. వినోద్ కుమార్ వి , ఎస్పీ సంయుక్త అధ్యక్షతన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారులపై ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా హైవేలపై ఉన్న దాబాలు, హోటళ్లు, వాణిజ్య కేంద్రాల వద్ద రోడ్లపైనే వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే హైవేల పక్కన తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకునే వారివల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. రహదారుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. జాతీయ రహదారులపై టోల్ ప్లాజాలు, పెట్రోల్ బంకులు, కీలక కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫీడ్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్లు, జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని హైవే, ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. దీనివల్ల ట్రాఫిక్ పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా మారడంతో పాటు ప్రమాదాల నివారణకు కూడా సహకారం అందుతుందని తెలిపారు. జిల్లాలోని జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరిగిన 20 బ్లాక్‌స్పాట్లను గుర్తించినట్లు ఎస్పీ వెల్లడించారు. అదేవిధంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న మరో 78 ప్రమాదకర ప్రదేశాలను కూడా గుర్తించామని తెలిపారు. మొత్తం 98 ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా క్రాసింగ్‌లు, లైటింగ్, బ్లింకింగ్ లైట్లు, వాటర్ బ్యారికేడ్లు తదితర భద్రతా పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్న “శిరోరక్ష -- ప్రాణరక్ష” కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, అయినప్పటికీ హెల్మెట్ ధరించే వారి శాతం ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అధికారులు స్వయంగా హెల్మెట్ వినియోగిస్తే ప్రజల్లో కూడా చైతన్యం పెరుగుతుందని చెప్పారు. హెల్మెట్ ధరించడం అనేది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలోని అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా పనిచేసి ప్రమాదాల తగ్గింపులో భాగస్వాములు కావాలని ఎస్పీ సూచించారు. అందరి సహకారంతో జిల్లాలో ప్రమాదాల నివారణలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ . వినోద్ కుమార్ వి మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న “శిరోరక్ష -- ప్రాణరక్ష” కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతోందన్నారు. ప్రజలు ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలపై ప్రయాణించాలని సూచించారు. బ్లాక్‌స్పాట్ల వద్ద భద్రతా చర్యలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఎం . హాసిని , డీఎస్పీలు పి. జగదీష్ నాయక్, ఏ. శ్రీనివాసరావు, సీహెచ్. చంద్రమౌళి, ఎండీ. మొయిన్‌తో పాటు రవాణా శాఖ, ఆర్టీసీ, ఆర్అండ్‌బీ, హైవే, పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# మూడో వారంలోకి ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’

-నగర పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరం: కమిషనర్ మయూర్ అశోక్



గుంటూరు, :జూన్ 9 వార్త సాక్ష్యం

నగరంలో పారిశుద్ధ్య రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’ కార్యక్రమం విజయవంతంగా మూడో వారంలోకి అడుగుపెట్టిందని నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు. ఈ నెల 8 నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.దఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు ఇంటి వద్దనే తడి, పొడి, శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా విభజించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. సోర్స్ స్థాయిలోనే వ్యర్థాల విభజన జరగడం వల్ల చెత్త నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు. హోటళ్లు, కళాశాలలు, విద్యాసంస్థలు, పెద్ద అపార్ట్‌మెంట్లు ‘బల్క్ వేస్ట్ జనరేటర్’ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. ఎక్కువ మొత్తంలో చెత్త ఉత్పత్తి చేసే సంస్థలు తమ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఇంటింటికీ చెత్త సేకరణ, మార్కెట్ ప్రాంతాల్లో శుభ్రతా కార్యక్రమాలు, అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, చేపలు, మాంసం మార్కెట్లలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలతో పాటు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, వ్యర్థాలను తగులబెట్టడం వంటి చర్యలపై జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు. నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వర్తక సంఘాలు ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు.

# ఇంధన ధరల భారాలు తగ్గించే వరకు పోరాటం

-రాస్తారోకోలో సీపీఎం నేతల హెచ్చరిక




ముండ్లమూరు, :జూన్ 9 వార్త సాక్ష్యం

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు హెచ్చరించారు. ధరల భారాలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ముండ్లమూరు బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలోనే పలుమార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపిందన్నారు. ఇంధన, గ్యాస్ ధరల పెరుగుదలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు ధరల భారం ప్రజల జీవనాన్ని దెబ్బతీస్తోందన్నారు. పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులను తగ్గిస్తే ప్రజలపై భారం కొంత మేర తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. సీపీఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అన్నారు. ఎన్నికల హామీల మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బోడపాటి హనుమంతరావు, పంటా ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, గంగినేని సత్యనారాయణ, బి. రాజా రమేష్, జి. వెంకటయ్య, గోగుల నారాయణ, వి. శ్రీను, యం. దాసు, పి. వెంకటేశ్వర్లు, పి. హనుమయ్య, సీహెచ్. అంజయ్య, జె. రవి, వి. నరసింహం తదితరులు పాల్గొన్నారు.

వార్త సాక్ష్యం
బుధవారం 10 జూన్, 2026

# శ్రీశైలంలో కొనసాగుతున్న యోగాంధ్ర కార్యక్రమాలు





**-శిక్షణలో పాల్గొన్న 230 మంది యోగసాధకులు**

ఆత్మకూరు జూన్ 9 వార్త సాక్ష్యం

శ్రీశైల దేవస్థానంలో యోగాంధ్ర శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయని కార్య నిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు తెలియజేశారు. మంగళవారం శిక్షణ కేంద్రాన్ని సందర్శించి యోగా సాధనల వివరాలను అడిగి తెలుసుకున్నారు చంద్రవతి కల్యాణమండపంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమములో 230 మంది యోగసాధకులు పాల్గొని యోగా శిక్షణను కు హాజరయ్యారు దేవస్థానం సిబ్బంది, స్థానికులు శివసేవకులు ఈ యోగా శిక్షణలో పాల్గొన్నారు అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎం. శ్రీనివాసరావు. మాట్లాడుతూ స్థానికులు, యాత్రికులు ఈ కార్యక్రమములో పాల్గొని, యోగాపట్ల అవగాహన కలగించుకోవాలని అన్నారు. ప్రముఖ యోగా గురువు యోగాచార్య గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం యోగా కలిగే ప్రయోజనాలను వివరించారు. యోగసాధన వలన ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అందుకే యోగా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలలో ఆదరణను పొందడం జరిగిందన్నారు

# శ్రీశైల దేవస్థానంలో ఆగమ పాఠశాల ప్రవేశ పరీక్ష విజయవంతం





శ్రీశైలం జూన్ 9 వార్త సాక్ష్యం

శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న వీరశైవ ఆగమపాఠశాల ప్రవేశ పరీక్ష మంగళవారం విజయవంతంగా ముగిసిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాసులు తెలిపారు చంద్రవతి కల్యాణమండపశీ లో పరీక్ష నిర్వహించి వీరశైవ ఆగమ కోర్సులో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి మొత్తం 25 మంది అభ్యర్థుల దరఖాస్తు చేసుకోగా 22 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు అందులో ముగ్గురు గై హాజర్ కాగా హాజరైన మిగతా వారందరూ ప్రవేశ అర్హతను పొందారు పొందారని అన్నారు ఈ కోర్సులో ప్రవేశ అర్హతను పొందిన వారి ధృవీకరణ పత్రాలు పరిశీలన చేసి ఆగమ కోర్సు కాలపరిమితి6 సంవత్సరాలు. విద్యాభ్యాస సమయంలో విద్యార్థులందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణలో స్వామివారి ఆలయ ఉప ప్రధానార్చకులు ఆగమ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శివశంకరయ్య స్వామి, సహాయ కార్య నిర్వహణాధికారి జి.స్వాములు, పాఠశాల పర్యవేక్షకులు డి.రంగన్న, సంబంధిత గుమాస్తా పాఠశాల వార్డన్ జి.శ్రీనివాసులు, ఆగమ పండితులు ఎం.శివయ్య, ఆంగ్ల ఉపాధ్యాయులు డి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు రోటరీ క్లబ్ సేవలందింపు

మార్టూరు జూన్ 9 వార్త సాక్ష్యం

సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. రోటరీ క్లబ్ మార్టూరు, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో, షాక్ కంపెనీ సౌజన్యంతో, బాల కోటిరెడ్డి సహకారంతో మార్టూరు మండలంలోని పేద కుటుంబాలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో గ్యాస్ ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేశారు.మార్టూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కే. వెంకటేష్, సీహెచ్. శ్రీనివాసరావు, ఎం. వెంకటేశ్వర్లు, ఎం. రాజ సంతోష్ కుమార్‌లకు సుమారు రూ.30 వేల విలువైన నాలుగు ఎల్‌పీజీ గ్యాస్ ఇస్త్రీ పెట్టెలను అందజేశారు. ఈ పరికరాలు వారి జీవనోపాధికి తోడ్పడి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఉపయోగపడతాయని నిర్వాహ కులు తెలిపారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత అందించడం రోటరీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక సంక్షేమ రంగాల్లో భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, జస్ట్ సాంబశివరావు, ఇంటూరి ఆంజనేయులు, కొర్రపాటి కాజారావు, షేక్ ఖాజా హుస్సేన్, వంకాయలపాటి వెంకట శేషు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# యువకుడు హత్య కేసులో నిందితుడు అరెస్ట్

వినుకొండజూన్ 9 వార్త సాక్ష్యం

పల్నాడు జిల్లా వినుకొండ పట్టణ శివారులోని చెక్కవాగు సమీపంలో ఇటీవల వెలుగులోకి వచ్చిన యువకుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రుద్రపాటి శ్రీకాంత్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం, జూన్ 2న చెక్కవాగు సమీపంలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైంది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు మృతుడిని మండలంలోని గోనుగుంట్లవారిపాలెంకు చెందిన పాలడుగు రాజు (21)గా గుర్తించారు.కేసును అన్ని కోణాల్లో విచారించిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం సేకరించి నిందితుడు రుద్రపాటి శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతుడు రాజు, నిందితుడు శ్రీకాంత్ మధ్య గతంలో ఏర్పడిన వ్యక్తిగత విభేదాలు, పాత



గొడవలే ఈ హత్యకు కారణమైనట్లు విచారణలో తేలిందని తెలిపారు.నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# ప్రభుత్వ పాలన పై వైసీపీ విమర్శలు

రేపల్లె జూన్ 9 వార్త సాక్ష్యం



బాపట్ల జిల్లా రేపల్లెలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళు" కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంపై ఆ పార్టీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. స్థానిక నియోజకవర్గ సమన్వయకర్త పీట నాగమోహన్ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ పనితీరు, ఎన్నికల హామీల అమలుపై చర్చించారు.ఈ సందర్భంగా పీట నాగమోహన్ కృష్ణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రెండేళ్లు పూర్తయినా ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయలేదని విమర్శించారు. చంద్రబాబు పాలనలో ప్రజలు దశాబ్దాలుగా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ వైఫల్యాలు, వెన్నుపోటు రాజకీయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై వైఎస్సార్సీపీ తరపున పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవెల్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జూన్ 15 నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై బీఎల్ఏలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, అక్రమ తొలగింపులను అడ్డుకునేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో బూత్ కమిటీ అబ్జర్వర్ అడపా శేషు, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి




ముండ్లమూరు జూన్ 9 వార్త సాక్ష్యం

ముండ్లమూరు మండలంలోని చింతలపూడి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్న కాటూరి శ్రీనివాసరావు ప్రమాదవశాత్తు నీటి బావిలో పడి మృతి చెందారు.

గ్రామస్తుల కథనం ప్రకారం, గొర్రెలకు నీరు తాగించేందుకు వాగు వద్దకు వెళ్లిన శ్రీనివాసరావు, పశువుల కోసం తవ్విన నీటి బావి కట్టపై నిలబడి ఉండగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడిపోయారు. ఆయనను రక్షించేందుకు జేనుపల్లి సూర్యనారాయణ బావిలోకి దిగారు. అయితే పరిస్థితిని గమనించిన మీసాల శ్రీదేవి సమయస్ఫూర్తితో స్పందించి సూర్యనారాయణను సురక్షితంగా బయటకు తీసి ప్రాణాపాయం నుంచి కాపాడారు.అయితే అప్పటికే శ్రీనివాసరావు నీటిలో మునిగిపోవడంతో మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న గ్రామస్తులు మృతదేహాన్ని బావి నుంచి బయటకు తీశారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. శ్రీనివాసరావు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మద్యం మత్తులో దాడి


ముండ్లమూరుజూన్ 9 వార్త సాక్ష్యం



ముండ్లమూరు మండలంలోని సుంకరవారిపాలెంలో మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఓ యువకుడు గాయపడ్డాడు. నగదు లావాదేవీల విషయంలో తలెత్తిన వివాదం దాడికి దారితీసినట్లు సమాచారం. స్థానికుల కథనం ప్రకారం, అన్నదమ్ముల కుమారులైన ఇద్దరు యువకులు తొలుత ఒకే బైక్‌పై గ్రామంలో తిరిగారు. అనంతరం కంభంపాటి మేజర్ కాలువ సమీపంలో నగదు విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.ఈ వాగ్వాదం క్రమంగా ఘర్షణకు దారితీయడంతో చిట్టిబోయిన రాంబ్రహ్మంపై దాడి జరిగినట్లు తెలుస్తోంది.ఈ ఘటనలో రాంబ్రహ్మం తలకు గాయాలు కావడంతో స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## డీకే శివకుమార్‌కు ఇంకా తగ్గని తలనొప్పులు -ఢిల్లీ బాట పడుతున్న అసంతృప్తులు

వార్త సాక్ష్యం



కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డీకే శివకుమార్ కు సొంత పార్టీ నేతల నుంచి తలనొప్పులు ఇంకా తగ్గలేదు. శాఖల కేటాయింపుపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ మరో మంత్రి అలకబూనారు. అంతేకాదు అధిష్ఠానంతో కు గ్రేటర్ బెంగళూరు అభివృద్ధి శాఖను కేటాయించారు. అయితే ఆ శాఖలోని బెంగళూరు అభివృద్ధి అథారిటీ, బెంగళూరు మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి అథారిటీ వంటి కీలక విభాగాలను మాత్రం సీఎం తన వద్దే ఉంచుకున్నారు. దీనిపై కృష్ణ బైరె గౌడ అసంతృప్తిగా ఉన్నారు. దీనిపై సీఎం డీకే శివకుమార్‌ను కూడా ఆయన కలిశారు. ఈ సమస్యపై పూర్తి పరిష్కారం వచ్చిన తర్వాతే బాధ్యతలు తీసుకుంటానని కృష్ణ బైరె గౌడ స్పష్టంచేశారు. ఢిల్లీకి వెళ్లిన ఆయన.. కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డీకే శివకుమార్ కు సొంత పార్టీ నేతల నుంచి తలనొప్పులు ఇంకా తగ్గలేదు. శాఖల కేటాయింపుపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ మరో మంత్రి అలకబూనారు. అంతేకాదు అధిష్ఠానంతో చర్చల కోసం ఆయన ఢిల్లీకి బయలుదేరారు. మంత్రి కృష్ణబైరె గౌడ కు గ్రేటర్ బెంగళూరు అభివృద్ధి శాఖను కేటాయించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా నగరాభివృద్ధి శాఖను తనకు కేటాయించకపోవడంపై ఇటీవల సీనియర్ నేత రామలింగారెడ్డి అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆయన ప్రమాణం చేసిన రెండు రోజుల్లోనే నీటిపారుదల శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత పార్టీ ఆయనకు నచ్చజెప్పడంతో రాజీనామాను వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు ఆ నగరాభివృద్ధి శాఖ కేటాయించినా కృష్ణ బైరె గౌడ అసంతృప్తిగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఇలా కొందరు తమకు కేటాయించిన శాఖలపై అసంతృప్తి వ్యక్తంచేస్తుంటే.. మరికొందరు ఎమ్మెల్యే మంత్రివర్గంలో చోటుదక్కకపోవడంపై అసంతృప్తిగా ఉన్నారు. శాఖల విషయంలో అసంతృప్తితో ఉన్నవారితో పాటు.. మంత్రివర్గంలో చోటు కోసం అభ్యర్థించేందుకు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టారు. డీకేకు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ కూడా ఢిల్లీకి వెళ్లారు.

## హోర్ముజ్ జలసంధి వద్ద కూలిన అపాచీ హెలికాప్టర్

వార్త సాక్ష్యం



అమెరికా సైన్యానికి చెందిన అపాచీ అటాక్ హెలికాప్టర్ హోర్ముజ్ జలసంధి వద్ద కూలింది. ఆ హెలికాప్టర్‌లో ఉన్న ఇద్దరు సిబ్బంది క్షేమంగా ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. మరో వైపు ఇరాన్‌తో వార్‌లో వ్యూహాత్మకంగా మారిన హోర్ముజ్ జలసంధి వద్ద మళ్లీ ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. మంగళవారం ఆ హెలికాప్టర్ కూలింది. కానీ దేని వల్ల ఆ ఘటన జరిగిందో ఇంకా తెలియదు. రెండు రోజుల క్రితం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య మరోసారి దాడులు జరిగిన విషయం తెలిసిందే. సోమవారం రాత్రి ఎన్‌బీఏ ఫైనల్స్ మ్యాచ్ వీక్షించిన ట్రంప్.. న్యూయార్క్ ఎయిర్‌పోర్టు వద్ద జర్నలిస్టులతో మాట్లాడుతూ పైలట్లు క్షేమంగా ఉన్నట్లు చెప్పారు. అమెరికా సైన్యానికి చెందిన అపాచీ అటాక్ హెలికాప్టర్ .. హోర్ముజ్ జలసంధి వద్ద కూలింది. ఆ హెలికాప్టర్‌లో ఉన్న ఇద్దరు సిబ్బంది క్షేమంగా ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. మరో వైపు ఇరాన్‌తో వార్‌లో వ్యూహాత్మకంగా మారిన హోర్ముజ్ జలసంధి వద్ద మళ్లీ ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. ఎవరికీ గాయాలు కాలేదన్నారు. ఆ ఘటనపై ఇవాళ పూర్తి వివరాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఏదేమైనా పైలట్లు క్షేమంగా ఉన్నట్లు వెల్లడించారు. అపాచీ హెలికాప్టర్ కూలిన ఘటనపై అమెరికా మిలిటరీకి చెందిన సెంట్రల్ కమాండ్ కానీ, రక్షణ శాఖ కానీ ఎటువంటి ప్రకటన చేయలేదు.

## కాంగోలో 100 దాటిన ఎబోలా మృతుల సంఖ్య

వార్త సాక్ష్యం



బునియా: డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా వైరస్ వల్ల మృతిచెందిన వారిన సంఖ్య 101కి చేరుకున్నది. ఆ దేశంలోని ఇటురి ప్రావిన్సులో ఎబోలా వైరస్ వేగంగా విస్తరిస్తోంది. అయితే అక్కడ ఉన్న సాయుధ గ్రూపుల వల్ల వైరస్ నియంత్రణ కష్టసాధ్యంగా మారుతోంది. తాజాగా ప్రభుత్వం కొత్త నివేదికను రిలీజ్ చేసింది. 550 పాజిటివ్ కేసుల్లో మృతుల సంఖ్య వందకు చేరినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కొత్తగా 10 మంది మృతిచెందగా, 35 కొత్త కేసులు నమోదు అయినట్లు ప్రభుత్వం చెప్పింది. ఎబోలాలోని బుందిబుగ్యో స్ట్రెయిన్ మహమ్మారిలా మారినట్లు మే 15వ తేదీన ప్రభుత్వం ప్రకటించింది. ఆరంభంలో ఎబోలా కేసులను గుర్తించడంలో ఆలస్యం కావడం వల్ల ఇప్పుడు పరిస్థితిన అదుపులోకి తేవడం కష్టంగా మారింది. ఇటురి, నార్త్ కివు, సౌత్ కివు ప్రావిన్సుల్లో ఎక్కువగా ఎబోలా కేసులు నమోదు అవుతున్నాయి. అయితే జుగు, ఇరుము, మాంబసా ప్రాంతాల్లో సాయుధ గ్రూపులు ఉండడం వల్ల అక్కడ వైరస్‌ను అదుపు చేయడం అసాధ్యమవుతోంది. పరిస్థితిన అదుపులోకి తేవడం కష్టంగా మారింది. ఇటురి, నార్త్ కివు, సౌత్ కివుమూడు కీలకమైన ప్రావిన్సుల్లో సుమారు 120 సాయుధ దళాలు ఉన్నాయని, వర్గ పోరు, రాజకీయ ప్రత్యర్థులు, అవినీతి వల్ల అక్కడ హింస పెరుగోతంది. దీంతో ఎబోలా కేసులను గుర్తించి, నియంత్రించడం పెను సవాల్‌గా మారింది. కాంగోలో సుమారు 10 కోట్ల జనాభా ఉంటుంది. అక్కడ ఈ వైరస్ వ్యాపించడం ఇది 17వ సారి. 1976లో తొలిసారి ఎబోలా వైరస్‌ను గుర్తించారు. ప్రస్తుతం బుందిబుగయో స్ట్రెయిన్ ఎక్కువగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. పొరుగు దేశంఅ వైరస్ స్ట్రెయిన్ వ్యాప్తి జరిగినట్లు భావిస్తున్నారు.

# మమతాబెనర్జి ఇంట్లో సీఐడీ సోదాలు..!

వార్త సాక్ష్యం:

**- ఫోర్జరీ సంతకాల కేసు**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, అసెంబ్లీలో ఎమ్మెల్యేల తిరుగుబాటు, పార్లమెంట్‌లో ఎంపీల తిరుగుబాటుతో ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో ఉన్న మమతాబెనర్జీ కి మరో తలనొప్పి వచ్చిపడింది. శాసనసభ్యుల సంతకాల ఫోర్జరీ కేసు దర్యాప్తులో భాగంగా ఆ రాష్ట్ర సీఐడీ అధికారులు మంగళవారం మమతా బెనర్జీ నివాసానికి చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, అసెంబ్లీలో ఎమ్మెల్యేల తిరుగుబాటు, పార్లమెంట్‌లో ఎంపీల తిరుగుబాటుతో ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో ఉన్న మమతాబెనర్జీ కి మరో తలనొప్పి వచ్చిపడింది. శాసనసభ్యుల సంతకాల ఫోర్జరీ కేసు దర్యాప్తులో భాగంగా ఆ రాష్ట్ర సీఐడీ అధికారులు మంగళవారం మమతా బెనర్జీ నివాసానికి చేరుకున్నారు. కోల్‌కతా లోని 30బీ, హరీశ్ ఛటర్జీ స్ట్రీట్‌లో ఉన్న ఆమె నివాసంలో సోదాలు నిర్వహించేందుకు సీఐడీ బృందం అక్కడకు వెళ్లడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. మమత ఇంటి చిరునామాతో తృణమూల్ కాంగ్రెస్ అధికారిక పార్టీ కార్యాలయం కూడా నమోదై ఉన్నందున తాము ప్రాంగణాన్ని తనిఖీ చేయాల్సి ఉందని సీఐడీ అధికారులు పేర్కొన్నారు. అయితే మాజీ ఎంపీ సుభాశిష్ చక్రవర్తితో సహా పలువురు టీఎంసీ నాయకులు అధికారులను లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో నివాసం వెలుపల కొంతసేపు తీవ్ర ఉద్రిక్తత, వాగ్వాదం చోటుచేసుకున్నాయి. మమతా బెనర్జీ, పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఇద్దరూ ప్రస్తుతం ఇంట్లో లేరని, కాబట్టి సోదాలకు అనుమతించలేమని, ఒకట్రెండు రోజుల తర్వాత రావాలని సుభాశిష్ చక్రవర్తి కోరారు. అయితే దీనిపై సీఐడీ అధికారులు అభ్యంతరం వ్యక్తంచేశారు. తాము చట్టప్రకారం విచారణకు వస్తే అడ్డుకోవడం నేరమని స్పష్టంచేశారు. కొద్దిసేపు ఘర్షణ తర్వాత సీఐడీ బృందం లోపలికి వెళ్లింది. మే 20న పశ్చిమబెంగాల్



అసెంబ్లీ స్పీకర్‌కు తృణమూల్ కాంగ్రెస్ తరపున ఒక లేఖ సమర్పించారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా సోవన్ దేబ్ ఛటోపాధ్యాయను ఎన్నుకుంటూ ఈ లేఖను ఇచ్చారు. అయితే ఈ లేఖపై ఉన్న తమ సంతకాలను ఫోర్జరీ చేశారంటూ టీఎంసీ ఎమ్మెల్యేలు రితబ్రతా బెనర్జీ, సందీపన్ సాహా సంచలన ఆరోపణలు చేశారు. ఈ వివాదం ముదిరి ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఈ ఫోర్జరీ వ్యవహారంపై కోల్‌కతాలోని హేర్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదుకాగా.. బెంగాల్ ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి అప్పగించింది. టీఎంసీ నాయకులు అధికారులను లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో నివాసం వెలుపల కొంతసేపు తీవ్ర ఉద్రిక్తత, వాగ్వాదం చోటుచేసుకున్నాయి. మమతా బెనర్జీ, పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఇద్దరూ ప్రస్తుతం ఇంట్లో లేరని, కాబట్టి సోదాలకు అనుమతించలేమని, ఒకట్రెండు రోజుల తర్వాత రావాలని సుభాశిష్ చక్రవర్తి కోరారు. అయితే దీనిపై సీఐడీ అధికారులు అభ్యంతరం వ్యక్తంచేశారు. తాము చట్టప్రకారం విచారణకు వస్తే అడ్డుకోవడం నేరమని స్పష్టంచేశారు. కొద్దిసేపు ఘర్షణ తర్వాత సీఐడీ బృందం లోపలికి వెళ్లింది. మే 20న పశ్చిమబెంగాల్ అసెంబ్లీ స్పీకర్‌కు తృణమూల్ కాంగ్రెస్ తరపున ఒక లేఖ సమర్పించారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా సోవన్ దేబ్ ఛటోపాధ్యాయను ఎన్నుకుంటూ ఈ లేఖను ఇచ్చారు. అయితే ఈ లేఖపై ఉన్న తమ సంతకాలను ఫోర్జరీ చేశారంటూ టీఎంసీ ఎమ్మెల్యేలు రితబ్రతా బెనర్జీ, సందీపన్ సాహా సంచలన ఆరోపణలు చేశారు. ఈ వివాదం ముదిరి ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఈ ఫోర్జరీ వ్యవహారంపై కోల్‌కతాలోని టీఎంసీ నాయకులు అధికారులను లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో నివాసం వెలుపల కొంతసేపు తీవ్ర ఉద్రిక్తత, ఫోర్జరీ వ్యవహారంపై కోల్‌కతాలోని హేర్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదుకాగా.. బెంగాల్ ప్రభుత్వం ఈ కేసును వాగ్వాదం చోటుచేసుకున్నాయి. మమతా బెనర్జీ, పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఇద్దరూ ప్రస్తుతం ఇంట్లో లేరని, కాబట్టి సోదాలకు అనుమతించలేమని, ఒకట్రెండు రోజుల తర్వాత రావాలని సుభాశిష్ చక్రవర్తి కోరారు. అయితే దీనిపై సీఐడీ అధికారులు అభ్యంతరం వ్యక్తంచేశారు. తాము చట్టప్రకారం విచారణకు వస్తే అడ్డుకోవడం నేరమని స్పష్టంచేశారు. కొద్దిసేపు ఘర్షణ తర్వాత సీఐడీ బృందం లోపలికి వెళ్లింది. మే 20న పశ్చిమబెంగాల్ అసెంబ్లీ స్పీకర్‌కు తృణమూల్ కాంగ్రెస్ తరపున ఒక లేఖ సమర్పించారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా సోవన్ దేబ్ ఛటోపాధ్యాయను ఎన్నుకుంటూ ఈ లేఖను ఇచ్చారు. అయితే ఈ సంచలన ఆరోపణలు చేశారు. ఈ వివాదం ముదిరి ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఈ ఫోర్జరీ వ్యవహారంపై కోల్‌కతాలోని స్పీకర్‌కు పంపిన ఆ వివాదాస్పద లేఖపై పార్టీ జనరల్ సెక్రెటరీ అభిషేక్ బెనర్జీ సంతకం చేసినందున విచారణకు హాజరుకావాలంటూ సీఐడీ ఆయనకు పలుమార్లు సమన్లు జారీ చేసింది. అయితే అనారోగ్య కారణాలను చూపుతూ అభిషేక్ బెనర్జీ వ్యక్తిగతంగా హాజరుకాకుండా.. తనకు 15 రోజుల సమయం కావాలని కోరారు.

# 750 డాలర్లు చెల్లిస్తే 10 రోజుల్లోనే అమెరికా వీసా ఇంటర్వ్యూలు

వార్త సాక్ష్యం

అమెరికా వెళ్లాలనుకునే వ్యాపారులు, పర్యాటకుల కోసం ట్రంప్ సర్కార్ కొత్త విధానాన్ని తీసుకురాబోతుంది. వీసా ఇంటర్వ్యూల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా 10 రోజుల్లోనే వీసా ఇంటర్వ్యూలను నిర్వహించేలా స్పెషల్ పైలట్ ప్రోగ్రామ్ నిర్వహించాలని నిర్ణయించింది. దీనికోసం ప్రీమియం ఎక్స్‌పెడైటెడ్ సర్వీస్ పేరుతో ప్రత్యేక సేవలను ప్రారంభించనుంది. ఈ మేరకు అమెరికా విదేశాంగశాఖ తమ ఫెడరల్ రిజిస్టర్‌లో నోటీసులు ప్రచురించింది. ఈ నోటీసు ప్రకారం జూలై 1వ తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు ఈ పైలట్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ సర్కార్ కొత్త పాలసీ! అమెరికా వెళ్లాలనుకునే వ్యాపారులు, పర్యాటకుల కోసం ట్రంప్ సర్కార్ కొత్త విధానాన్ని తీసుకురాబోతుంది. వీసా ఇంటర్వ్యూల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా 10 రోజుల్లోనే వీసా ఇంటర్వ్యూలను నిర్వహించేలా స్పెషల్ పైలట్ ప్రోగ్రామ్ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సేవలను వినియోగించుకోవాలంటే సాధారణ ఫీజు 185 డాలర్లకు అదనంగా 750 చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకం కింద 750 డాలర్లు అదనంగా చెల్లించిన దరఖాస్తుదారులకు 10 రోజుల్లోపే వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కల్పించనున్నారు. అయితే ఈ సదుపాయం ఎంపిక చేసిన కొన్ని అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. వాటి జాబితాను జూలై 1వ తేదీకి ముందు ప్రకటించనున్నారు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికా ప్రవేశ నిబంధనలనున మరింత కఠినతరం చేశారు. కొన్ని దేశాల పౌరులకు వీసా ప్రాసెసింగ్ కోసం భారీ బాండ్లు విధించడం, సోషల్‌మీడియా అకౌంట్లు సహా వ్యక్తిగత వివరాలపై విస్తృత పరిశీలన చేపట్టడం వల్ల వీసా ప్రక్రియలో ఆలస్యాలు పెరిగాయి. దీంతో అనేక దేశాల్లో వీసా ఇంటర్వ్యూల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే స్పెషల్ పైలట్ ప్రోగ్రామ్ కింద ప్రీమియం సర్వీస్‌ను అమెరికా ప్రవేశపెట్టడం గమనార్హం. అయితే, ఈ అదనపు ఫీజు చెల్లించడం ద్వారా ఇంటర్వ్యూ షెడ్యూల్‌ను మాత్రమే త్వరగా పొందగలరని.. వీసా కచ్చితంగా మంజూరు అవుతుందనే హామీ లేదని అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికా ప్రవేశ నిబంధనలనున మరింత కఠినతరం చేశారు. కొన్ని దేశాల పౌరులకు వీసా ప్రాసెసింగ్ కోసం భారీ బాండ్లు విధించడం, సోషల్‌మీడియా అకౌంట్లు సహా వ్యక్తిగత వివరాలపై విస్తృత పరిశీలన చేపట్టడం వల్ల వీసా ప్రక్రియలో ఆలస్యాలు పెరిగాయి. దీంతో అనేక దేశాల్లో వీసా ఇంటర్వ్యూల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.




ఈ క్రమంలోనే స్పెషల్ పైలట్ ప్రోగ్రామ్ కింద ప్రీమియం సర్వీస్‌ను అమెరికా ప్రవేశపెట్టడం గమనార్హం. అయితే, ఈ అదనపు ఫీజు చెల్లించడం ద్వారా ఇంటర్వ్యూ షెడ్యూల్‌ను మాత్రమే త్వరగా పొందగలరని.. వీసా కచ్చితంగా మంజూరు అవుతుందనే హామీ లేదని అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. దరఖాస్తుదారుల అర్హతల ఆధారంగానే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. డిమాండ్‌ను బట్టి ఈ పైలట్ ప్రోగ్రామ్‌ను వచ్చే ఏడాదికి పొడిగించే అవకాశం ఉందని సమాచారం.బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికా ప్రవేశ నిబంధనలనున మరింత కఠినతరం చేశారు. కొన్ని దేశాల పౌరులకు వీసా ప్రాసెసింగ్ కోసం భారీ బాండ్లు విధించడం, సోషల్‌మీడియా అకౌంట్లు సహా వ్యక్తిగత వివరాలపై విస్తృత పరిశీలన చేపట్టడం వల్ల వీసా ప్రక్రియలో ఆలస్యాలు పెరిగాయి. దీంతో అనేక దేశాల్లో వీసా ఇంటర్వ్యూల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే స్పెషల్ పైలట్ ప్రోగ్రామ్ కింద ప్రీమియం సర్వీస్‌ను అమెరికా ప్రవేశపెట్టడం గమనార్హం. అయితే, ఈ అదనపు ఫీజు చెల్లించడం ద్వారా ఇంటర్వ్యూ షెడ్యూల్‌ను మాత్రమే త్వరగా పొందగలరని.. వీసా కచ్చితంగా మంజూరు అవుతుందనే హామీ లేదని అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. దరఖాస్తుదారుల అర్హతల ఆధారంగానే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. డిమాండ్‌ను బట్టి ఈ పైలట్ ప్రోగ్రామ్‌ను వచ్చే ఏడాదికి పొడిగించే అవకాశం ఉందని సమాచారం.బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికా ప్రవేశ నిబంధనలనున మరింత కఠినతరం చేశారు. కొన్ని దేశాల పౌరులకు వీసా ప్రాసెసింగ్ కోసం భారీ బాండ్లు విధించడం, సోషల్‌మీడియా అకౌంట్లు సహా వ్యక్తిగత వివరాలపై విస్తృత పరిశీలన చేపట్టడం వల్ల వీసా ప్రక్రియలో ఆలస్యాలు పెరిగాయి. దీంతో అనేక దేశాల్లో వీసా ఇంటర్వ్యూల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే స్పెషల్ పైలట్ ప్రోగ్రామ్ కింద ప్రీమియం సర్వీస్‌ను అమెరికా ప్రవేశపెట్టడం గమనార్హం. అయితే, ఈ అదనపు ఫీజు చెల్లించడం ద్వారా ఇంటర్వ్యూ షెడ్యూల్‌ను మాత్రమే త్వరగా పొందగలరని.. వీసా కచ్చితంగా మంజూరు అవుతుందనే హామీ లేదని అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. దరఖాస్తుదారుల అర్హతల ఆధారంగానే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. డిమాండ్‌ను బట్టి ఈ పైలట్ ప్రోగ్రామ్‌ను వచ్చే ఏడాదికి పొడిగించే అవకాశం ఉందని సమాచారం. దరఖాస్తుదారుల అర్హతల ఆధారంగానే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.

# క్రీడలు

# బిజినెస్

## కీపర్ షూ అడ్డురావడంతో ప్రియాన్ష్ ఆర్యా రనౌట్

### - తప్పించుకున్న రుతురాజ్ గైక్వాడ్



అనూహ్య రీతిలో ప్రియాన్ష్ ఆర్యా రనౌట్ అయ్యాడు. శ్రీలంకతో మ్యాచ్‌లో రుతురాజ్, ఆర్యా ఒకే వైపు పరుగు తీశారు. కానీ క్రీజ్‌లో బ్యాట్ పెట్టే సమయంలో.. లంక కీపర్ షూ ఆర్యా బ్యాట్‌కు అడ్డువచ్చింది. దీంతో అతను రనౌట్ అయ్యాడు. రుతురాజ్ సెంచరీ చేశాడు. దంబుల్లా: శ్రీలంక-ఏ టీమ్‌తో జరుగుతున్న తొలి వన్డే మ్యాచ్‌లో భారత-ఏ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 277 రన్స్ చేసింది. యువ సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్‌లో విఫలమయ్యాడు. అతను కేవలం 12 రన్స్ మాత్రమే చేశాడు. ఇక ప్రభుసిమ్రన్ కూడా స్వల్ప స్కోరుకే నిష్క్రమించాడు. ఆ తర్వాత రుతురాజ్ గైక్వాడ్, ప్రియాన్ష్ ఆర్యా భారత బ్యాటింగ్‌ను గాడిలో పెట్టే ప్రయత్నం చేశారు. అంతా సజావుగా సాగుతుందనుకున్న సమయంలో.. ప్రియాన్ష్ ఆర్యా అనూహ్య రీతిలో రనౌటయ్యాడు. వాస్తవానికి స్ట్రయికర్‌గా ఉన్న రుతురాజ్ గైక్వాడ్ రెండో రన్‌కు ప్రయత్నించాడు. ప్రియాన్ష్ కూడా రెండో రన్ కోసం కొన్ని అడుగులు వేసి మళ్లీ వెనక్కి వచ్చేశాడు. ఈ లోగా రుతురాజ్ రెండో రన్ పూర్తి చేసి క్రీజ్‌లో తన బ్యాట్‌ను పెట్టాడు. అయితే అక్కడే నిలబడ్డ ప్రియాన్ష్ ఆర్యా తన బ్యాట్‌ను క్రీజ్‌లో పెట్టే సమయంలో శ్రీలంక కీపర్ నిరోషాన్ డిక్‌వెల్లా షూ అడ్డు వచ్చింది. దీంతో ఆర్యా బ్యాట్ క్రీజ్‌లోకి చేరుకోలేకపోయింది. అయితే ఫీల్డర్ ఇచ్చిన బంతిని అందుకున్న కీపర్ నాన్ స్ట్రయికర్ వైపు విసిరేశాడు. ఆర్యా తన బ్యాట్‌ను క్రీజ్‌లో పెట్టకపోవడం వల్ల దురదృష్టవశాత్తు రనౌట్ కావాల్సి వచ్చింది. ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఈ మ్యాచ్‌లో రుతురాజ్ సెంచరీ నమోదు చేశాడు. కెప్టెన్ తిలక్ వర్మ 60 రన్స్ చేశాడు.వర్క్‌లోడ్ వల్ల సిరాజ్‌ను తప్పించారు. ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్ నుంచి అతన్ని ఉపసంహరించారు. సిరాజ్ స్థానంలో ప్రసిద్ధ కృష్ణను తీసుకున్నారు. బీసీసీఐ ఇవాళ ఈ ప్రకటన చేసింది. ముంబై: భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నది. ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్‌ల నుంచి హైదరాబాదీ బౌలర్ మహమ్మద్ సిరాజ్‌ను తప్పించింది. అధిక పనిభారం వల్ల సిరాజ్‌ను ఆ టోర్నీల నుంచి ఉపసంహరిస్తున్నట్లు ఇవాళ బీసీసీఐ ఓ ప్రకటనలో పేర్కొన్నది. సిరాజ్ స్థానంలో ప్రసిద్ధి కృష్ణను జట్టులోకి తీసుకున్నారు. సుదీర్ఘమైన అంతర్జాతీయ సీజన్ ముందున్న నేపథ్యంలో.. సిరాజ్‌పై వర్క్‌లోడ్‌ను తగ్గించేందుకు ముందస్తు జాగ్రత్తగా అతన్ని ఆ టూర్లకు రెస్ట్ ఇచ్చినట్లు బీసీసీఐ వెల్లడించింది. బీసీసీఐ మెడికల్ టీమ్, జట్టు యాజమాన్యం మధ్య జరిగిన చర్చల ద్వారా సిరాజ్‌ను ఉపసంహరించాలన్న నిర్ణయం తీసుకున్నారు. సిరాజ్‌కు రెస్ట్ అడ్వైజ్ చేశారు. రెండు సిరీస్‌లకు సిరాజ్ స్థానంలో పేస్ బౌలర్‌గా ప్రసిద్ధ కృష్ణ ఆడనున్నట్లు బీసీసీఐ గౌరవ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.

## ఇంగ్లండ్, ఐర్లాండ్ సిరీస్ నుంచి సిరాజ్ ఔట్



వర్క్‌లోడ్ వల్ల సిరాజ్‌ను తప్పించారు. ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్ నుంచి అతన్ని ఉపసంహరించారు. సిరాజ్ స్థానంలో ప్రసిద్ధ కృష్ణను తీసుకున్నారు. బీసీసీఐ ఇవాళ ఈ ప్రకటన చేసింది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నది. ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్‌ల నుంచి హైదరాబాదీ బౌలర్ మహమ్మద్ సిరాజ్‌ను తప్పించింది. అధిక పనిభారం వల్ల సిరాజ్‌ను ఆ టోర్నీల నుంచి ఉపసంహరిస్తున్నట్లు ఇవాళ బీసీసీఐ ఓ ప్రకటనలో పేర్కొన్నది. సిరాజ్ స్థానంలో ప్రసిద్ధి కృష్ణను జట్టులోకి తీసుకున్నారు. సుదీర్ఘమైన అంతర్జాతీయ సీజన్ ముందున్న నేపథ్యంలో.. సిరాజ్‌పై వర్క్‌లోడ్‌ను తగ్గించేందుకు ముందస్తు జాగ్రత్తగా అతన్ని ఆ టూర్లకు రెస్ట్ ఇచ్చినట్లు బీసీసీఐ వెల్లడించింది. బీసీసీఐ మెడికల్ టీమ్, జట్టు యాజమాన్యం మధ్య జరిగిన చర్చల ద్వారా సిరాజ్‌ను ఉపసంహరించాలన్న నిర్ణయం తీసుకున్నారు. సిరాజ్‌కు రెస్ట్ అడ్వైజ్ చేశారు. రెండు సిరీస్‌లకు సిరాజ్ స్థానంలో పేస్ బౌలర్‌గా ప్రసిద్ధ కృష్ణ ఆడనున్నట్లు బీసీసీఐ గౌరవ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. జట్టు వివరాలు..శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, శివం దూబే, తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్‌సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ కృష్ణ.

## ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఫిట్



ఆఫ్ఘన్‌తో వన్డేలకు క్లియరెన్స్ టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా.. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడే అవకాశాలు ఉన్నాయి. పాండ్యా పూర్తిగా ఫిట్‌గా ఉన్నట్లు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు చెందిన నిపుణుల బృందం పేర్కొన్నది. పాండ్యాకు ఆ టీమ్ క్లియరెన్స్ ఇచ్చింది. ముల్లాన్‌పూర్: టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడే అవకాశాలు ఉన్నాయి. ఆదివారం నుంచి ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డేలు జరగనున్నాయి. ఫస్ట్ వన్డే ధర్మశాలలో ఆడనున్నారు. అయితే పాండ్యా పూర్తిగా ఫిట్‌గా ఉన్నట్లు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు చెందిన నిపుణుల బృందం పేర్కొన్నది. పాండ్యాకు ఆ టీమ్ క్లియరెన్స్ ఇచ్చింది. బెంగుళూరులోని సెంటర్‌లో అతను పూర్తి స్థాయిలో 10 ఓవర్లు బౌలింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ ముంబై ఇండియన్స్ తరపున కెప్టెన్స్ చేపట్టిన పాండ్యా వెన్ను నొప్పి వల్ల కొన్ని మ్యాచ్‌లు ఆడలేదు. దీంతో అతను జూన్ రెండో తేదీ నుంచి బెంగుళూరు సెంటర్‌లో శిక్షణ పొందాడు. కోలుకునే దశలో భాగంగా పాండ్యా 10 ఓవర్లు బౌలింగ్ చేశాడని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. పాండ్యా ఫిట్‌నెస్ గురించి అప్‌డేట్ తెలియకున్నా, అతను బాగానే ప్రిపేరవుతున్నట్లు తెలిసిందని భారత అసిస్టెంట్ కోచ్ సీతాన్షు కోటక్ తెలిపారు.

## -ప్రయాణికులపై చార్జీల ప్రభావం



ఐఏటీఏ ప్రధాన ఆర్థికవేత్త మ్యారీ థామ్సన్. పెరిగిన ఇంధన ధరలతో విమానయాన సంస్థలు.. టికెట్ చార్జీలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నాయి. అయితే చార్జీలు పెరిగితే ప్రయాణి కులు తగ్గిపోయే వీలున్నదని అంతర్జాతీయ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) ప్రధాన ఆర్థికవేత్త మ్యారీ ఓవెన్స్ థామ్సన్ అభిప్రాయపడ్డారు. ధరల వ్యత్యాసాలు ప్రయాణికుల ప్రత్యామ్నాయాల అన్వేషణకు దారితీస్తాయన్నారు. అమెరికా, ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలను ప్రభావితం చేస్తున్న విషయం తెలిసిందే. ఇది సహజంగానే భారత్ వంటి క్రూడాయిల్ దిగుమతి దేశాలను అన్ని రకాలుగా దెబ్బతీస్తున్నది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది విమాన ఇంధనం రేటు 70 శాతం వరకు పెరుగవచ్చన్న అంచనాలున్నాయి. ఈ క్రమంలోనే ఐఏటీఏ పైవిధంగా స్పందించింది. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా 370కిపైగా ఎయిర్‌లైన్స్‌కు ఐఏటీఏ ప్రాతినిధ్యం వహిస్తున్నది. పెంపు అనివార్యం విమాన టికెట్ ధరల పెంపు అనివార్యంగానే కనిపిస్తున్నదని ఐఏటీఏ చీఫ్ ఎకనామిస్ట్ థామ్సన్ అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో చార్జీలను పెంచకపోతే నష్టాలపాలయ్యే వీలున్నదని, చివరకు దివాలా తీసే ప్రమాదం కూడా లేకపోలేదని వ్యాఖ్యానించారు. అయితే టికెట్ ధరలు పెరిగితే ప్రయాణికులు ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యానికి చేరుకోవాలని చూస్తారని, ఇది కంపెనీల ఆదాయంపై ప్రభావం చూపగలదని కూడా పేర్కొన్నారు. పెరిగిన ఇంధన ధరలతో విమానయాన సంస్థలు.. టికెట్ చార్జీలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నాయి. అయితే చార్జీలు పెరిగితే ప్రయాణి కులు తగ్గిపోయే వీలున్నదని అంతర్జాతీయ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) ప్రధాన ఆర్థికవేత్త మ్యారీ ఓవెన్స్ థామ్సన్ అభిప్రాయపడ్డారు. ఇక 2025తో పోల్చితే 2026లో విమానయాన సంస్థల ఇంధన ఖర్చులు 252 బిలియన్ డాలర్ల నుంచి 350 బిలియన్ డాలర్లకు పెరిగిపోవచ్చని చెప్పారు. కేవలం గల్ఫ్ యుద్ధం దెబ్బకు దాదాపు 40 శాతం అధికమయ్యే అవకాశాలున్నాయన్నారు. గత ఏడాది బ్యారెల్ విమానయాన ఇంధనం ధర సగటున 90 డాలర్లుగా ఉంటే.. ఈ ఏడాది అది 152 డాలర్ల స్థాయిలో ఉన్నదని వివరించారు. దేశీయ విమానయానంపై దెబ్బ పెరుగుతున్న ముడి చమురు ధరలతో ఇప్పటికే దేశీయ విమానయాన రంగం తీవ్రంగా దెబ్బతిన్నది. ఎయిర్ ఇండియా మరికొన్ని సంస్థలు ఆయా మార్గాల్లో విమానాల సంఖ్యను తగ్గించేశాయి. ఈ క్రమంలో ఇంధన ధరలు ఇంకా పెరిగితే ప్రధాన మార్గాల్లో తప్ప మిగతా రూట్లలో విమానాల రాకపోకలు నిలిచిపోయే అవకాశాలూ లేకపోలేదన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి. కాగా, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశ ఎయిర్ సంస్థలు ఐఏటీఏలో భాగంగానే ఉన్నాయి.

## 6.31 లక్షల కోట్ల సంపద ఆవిరి



దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో అంతర్జాతీయ మార్కెట్లలో అలజడికి కారణమైంది. ఫలితంగా చమురు ధరలు మళ్లీ పుంజుకోవడం, గ్లోబల్ మార్కెట్లు కుప్పకూలడంతో దేశీయ సూచీలు ఒక్క శాతానికి పైగా పతనం చెందాయి. వీటికితోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా పెట్టుబడులను ఉపసంహరించుకోవడం, రూపాయి పతనం చెందడం కూడా పతనానికి ఆజ్యంపోశాయి. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 719.08 పాయింట్లు నష్టపోయి 73,524.26 వద్దకు జారుకున్నది. మరో సూచీ నిఫ్టీ సైతం 243.70 పాయింట్లు కోల్పోయి 23,123 వద్ద ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలడంతో లక్షల కోట్ల మదుపరుల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో అంతర్జాతీయ మార్కెట్లలో అలజడికి కారణమైంది. ఫలితంగా చమురు ధరలు మళ్లీ పుంజుకోవడం, గ్లోబల్ మార్కెట్లు కుప్పకూలడంతో దేశీయ సూచీలు ఒక్క శాతానికి పైగా పతనం చెందాయి. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.6,31,440.41 కోట్లు కరిగిపోయి రూ.4,55,28,758.96 కోట్లు (4.76 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన బలహీన సెంటిమెంట్‌కు తోడు క్రూడాయిల్ ధర త్వరలో 100 డాలర్లు దాటే అవకాశం ఉంద న్న అంచనాలు వెల్లడికావడం, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల షేర్లు బలహీనంగా ఉండటం మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. ఎటర్నల్ షేరు 3.24 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు ఇండిగో, మహీంద్రా, రిలయన్స్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ షేర్లు రెండు శాతానికి పైగా నష్టపోయాయి. వీటితోపాటు టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, టైటాన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతి, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, అదానీపోర్ట్స్, ఇన్ఫోసిస్, హెచ్‌యూఎల్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్, కొటక్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. కానీ, సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీ, ఎస్బీఐ, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా రియల్టీ అత్యధికంగా 2.57 శాతం నష్టపోగా, మెటల్ 2.43 శాతం, ఇండస్ట్రియల్స్ 2.06 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.98 శాతం, ఆటో 1.85 శాతం చొప్పున పతనం చెందాయి.

## బీఎండబ్ల్యూ కార్లు ప్రియం




జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ మరోసారి ధరలను పెంచబోతున్నట్టు ప్రకటించింది. జూలై 1 నుంచి అమల్లోకి వచ్చేలా అన్ని రకాల మోడళ్ల ధరలను 2 శాతం వరకు సవరిస్తున్నట్టు వెల్లడించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో బీఎండబ్ల్యూ, మినీ వాహనాలు మరింత ప్రియం కాబోతున్నాయి. ఈ సందర్భంగా బీఎండబ్ల్యూ గ్రూపు ఇండియా ప్రెసిడెంట్, సీఈవో హర్దీప్ సింగ్ బ్రార్ మాట్లాడుతూ.. రూపాయి పతనం చెందడంతోపాటు లాజిస్టిక్స్ కోసం అధికంగా ఖర్చు చేయాల్సి వస్తుండటంతో సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ధరలను సవరించాల్సి వచ్చిందని పేర్కొన్నారు.


# నాని 'ది పారడైజ్' మళ్లీ వాయిదా?

## – రవితేజ 'ఇరుముడి' కోసమేనా!




నాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ది పారడైజ్' మరోసారి వాయిదా పడే దిశగా కనిపిస్తోంది. మొదట మార్చి 26న విడుదల కావాల్సిన ఈ చిత్రం, ఆ తర్వాత ఆగస్టు 21కి వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు ఆ ఆగస్టు 21వ తేదీని మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న 'ఇరుముడి' సినిమా లాక్ చేసుకోవడంతో నాని సినిమా పోస్ట్‌పోన్ కాక తప్పని పరిస్థితి ఏర్పడింది. సినిమాకు సంబంధించిన కొంత వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉండటమే ఈ ఆలస్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. సోషల్ మీడియాలో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం.. 'ది పారడైజ్' చిత్రం సెప్టెంబర్ నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. నాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ది పారడైజ్' మరోసారి వాయిదా పడే దిశగా కనిపిస్తోంది. అయితే, ఇది కేవలం ప్రచారం మాత్రమేనని, దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉందని ఇండస్ట్రీ టాక్. బ్లాక్‌బస్టర్ 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది పారడైజ్' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఎస్ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాయాదు లోహార్ హీరోయిన్ గా నటిస్తుండగా, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నాడు.

# 'స్లమ్ డాగ్' టీజర్



టాలీవుడ్ సీనియర్ దర్శకులు పూరీ జగన్నాథ్ మరో కొత్త సినిమాతో రాబోతున్నారు. స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్ అనే డిఫరెంట్ టైటిల్ తో అదిరిపోయే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాకు పూరీ దర్శకత్వం వహిస్తుండగాడ విజయ్ సేతుపతి లీడ్ రోల్ చేస్తున్నారు. టబు, సంయుక్త కీలక పాత్రల్లో కనిపించనున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా టీజర్ ను తాజాగా రిలీజ్ చేశారు. 1.15 నిమిషాల యాక్షన్ ప్యాక్ట్ టీజర్.. ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటుంది. ఇందులో వచ్చే.. ఒక్క వాన పడితే కాకుల్లా చెట్ల కింద దాక్కునే జీవితాలు మావి.. వాన పడితే కాకుల్లా చెట్ల కింద దాక్కునే జీవితాలు మావి.. అలాంటి మా బతుకులతో అలాంటి మా బతుకులతో ఆడుకుంటే నేనెందుకు వదులుతా అనే డైలాగ్స్ ఈ సినిమాకు మంచి ఊపునిచ్చాయి. ఇక ఈ సినిమాను చార్మీ, పూరీ జగన్నాథ్ నిర్మిస్తుండగా.. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత స్వరాలు అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది.

# డిప్యూటీ సీఎంను ప్రశ్నిస్తే సైబర్ దాడులు

## ట్రోలింగ్ భరించలేక ట్వీట్లు డిలీట్ చేసిన రాహుల్ రామకృష్ణ!



ప్రస్తుతం ఉన్న రోజుల్లో సోషల్ మీడియా వేదికగా ఎవరైనా ఒక ప్రముఖ నాయకుడిని ప్రశ్నించినా లేదా తమ రాజకీయ అభిప్రాయాన్ని బలంగా వినిపించినా తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి రావడం సర్వసాధారణంగా మారిపోయిన సంగతి తెలిసిందే. ఇటీవల టాలీవుడ్ నటుడు రాహుల్ రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి సమాచార హక్కు చట్టం లోని సెక్షన్ 4.1(బి) ప్రకారం పారదర్శకత, ముందస్తు సమాచార వెల్లడి గురించి ప్రశ్నిస్తూ చేసిన ట్వీట్లు తీవ్ర దుమారాన్ని రేపాయి. అయితే ఆ ట్వీట్ల చివరలో ఆయన "జై తెలంగాణ" అని రాయడం, దానికి తోడు పవన్ కళ్యాణ్ ఇటీవల తెలంగాణ రాజకీయాలపై చేసిన కొన్ని వ్యాఖ్యల నేపథ్యం కూడా తోడవడంతో ఈ వ్యవహారం పెద్ద వివాదానికి దారితీసింది. దీనిపై జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్‌తో విరుచుకుపడ్డారు. అయితే ఈ సైబర్ దాడి మితిమీరడంతో రాహుల్ రామకృష్ణ మొదట 'ప్రశ్నించినంత మాత్రాన నేను దేశద్రోహిని కాను', 'నా వల్లనే ప్రాబ్లెమ్ అంటే వెళ్ళిపోతా మావా' అంటూ బదులిచ్చినప్పటికీ.. చివరికి జనసైనికుల ఒత్తిడిని తట్టుకోలేక పవన్ కళ్యాణ్‌ని ప్రశ్నించిన ట్వీట్లను రాహుల్ డిలీట్ చేసినట్లు తెలుస్తుంది. అయితే ఈ వివాదంపై విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఏ నాయకుడినైనా ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని కానీ సోషల్ మీడియాలో ఒక ప్రశ్న రాగానే దానికి సమాధానం ఇవ్వకుండా సదరు వ్యక్తిపై వ్యక్తిగత దాడులకు దిగడం ఒక ప్రమాదకరమైన ట్రెండ్‌గా మారిందని వారు అభిప్రాయపడ్డారు. అభిమానం అంధాభిమానంగా మారినప్పుడు, ఒక గుంపుగా ఏర్పడి అవతలి వ్యక్తిని మానసికంగా కుంగదీసేలా దాడి చేయడం వల్ల భవిష్యత్తులో ఎవరూ నోరు విప్పకూడదనే భయాన్ని సృష్టిస్తున్నారు. రాహుల్ రామకృష్ణ లాంటి సెలబ్రిటీలే ఈ స్థాయి ట్రోలింగ్‌ను తట్టుకోలేక వెనక్కి తగ్గుతున్నారంటే.. సామన్యుడి పరిస్థితి ఎలా ఉండబోతుందని ఊహించుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో సోషల్ మీడియా వేదికగా ఎవరైనా ఒక ప్రముఖ నాయకుడిని ప్రశ్నించినా లేదా తమ రాజకీయ అభిప్రాయాన్ని మారిందని వారు అభిప్రాయపడ్డారు. అభిమానం అంధాభిమానంగా మారినప్పుడు, ఒక గుంపుగా ఏర్పడి అవతలి వ్యక్తిని మానసికంగా కుంగదీసేలా దాడి చేయడం వల్ల భవిష్యత్తులో ఎవరూ నోరు విప్పకూడదనే భయాన్ని సృష్టిస్తున్నారు. రాహుల్ రామకృష్ణ లాంటి సెలబ్రిటీలే మారిందని వారు అభిప్రాయపడ్డారు. అభిమానం అంధాభిమానంగా మారినప్పుడు, ఒక గుంపుగా ఏర్పడి అవతలి వ్యక్తిని మానసికంగా కుంగదీసేలా దాడి చేయడం వల్ల భవిష్యత్తులో ఎవరూ నోరు విప్పకూడదనే భయాన్ని సృష్టిస్తున్నారు. రాహుల్ రామకృష్ణ లాంటి సెలబ్రిటీలే మారిందని వారు అభిప్రాయపడ్డారు. అభిమానం అంధాభిమానంగా మారినప్పుడు, ఒక గుంపుగా ఏర్పడి అవతలి వ్యక్తిని మానసికంగా కుంగదీసేలా దాడి చేయడం వల్ల భవిష్యత్తులో ఎవరూ రాహుల్ రామకృష్ణ లాంటి సెలబ్రిటీలే మారిందని వారు అభిప్రాయపడ్డారు. అభిమానంనోరు విప్పకూడదనే భయాన్ని సృష్టిస్తున్నారు. రాహుల్ రామకృష్ణ లాంటి సెలబ్రిటీలే బలంగా వినిపించినా తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి రావడం సర్వసాధారణంగా మారిపోయిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియా అనేది ఆరోగ్యకరమైన చర్చలకు వేదిక కావాల్సింది పోయి, కేవలం ఒకరినొకరు అణచివేసే ఒక గుంపుల యుద్ధంలా మారిపోవడం సమాజంలో భావప్రకటన స్వేచ్ఛకు దెబ్బతీయడమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బిగ్‌బాస్ 10లోకి హాట్ బ్యూటీ



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కంటెస్టెంట్ల లిస్ట్! తెలుగు టెలివిజన్ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న రియాలిటీ షో 'బిగ్‌బాస్ తెలుగు' సీజన్ 10కు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే విజయవంతంగా తొమ్మిది సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో, ఇప్పుడు మరింత గ్రాండ్‌గా పదో సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన ప్రోమోతో షోపై అంచనాలు మరింత పెరిగాయి.ఈ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జున హోస్ట్‌గా వ్యవహరించనున్న సంగతి తెలిసిందే. గత కొన్ని సీజన్లుగా తన స్టైల్, హోస్టింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న నాగార్జున, ఈసారి కూడా కంటెస్టెంట్లను ఎలా హ్యాండిల్ చేస్తారో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా 'దశావతారం' అనే కాన్సెప్ట్‌తో ఈ సీజన్‌ను సరికొత్తగా డిజైన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత సీజన్లతో పోలిస్తే కొత్త రూల్స్, వినూత్న టాస్కులు, మరింత కఠినమైన గేమ్ ప్లాన్‌తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేందుకు నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారని సమాచారం. ఇదిలా ఉంటే, షో ప్రారంభానికి ముందే కంటెస్టెంట్ల జాబితాపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈసారి బిగ్‌బాస్ హౌస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ పలువురు సెలబ్రిటీల పేర్లు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా జబర్దస్త్, టెలివిజన్, యూట్యూబ్, సోషల్ మీడియా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ లిస్ట్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వైరల్ అవుతున్న పేర్లలో ఎక్స్‌ప్రెస్ హరి, నూకరాజు, రాకింగ్ రాకేష్, నందూస్ వరల్డ్ నందూ, పండు మాస్టర్, జ్యోతి, రాయల్ మెక్ రమణ, తేజస్విని గౌడ, శివ్ కుమార్, చంద్రహాస్ తదితరుల పేర్లు వినిపిస్తున్నాయి. అయితే వీరిలో ఎవరెవరు నిజంగా హౌస్‌లోకి అడుగుపెడతారన్న విషయంపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.అయితే ప్రస్తుతం ఎక్కువగా చర్చకు వస్తున్న పేరు మాత్రం టెలివిజన్ నటి పల్లవి గౌడది. । తెలుగు టెలివిజన్ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న రియాలిటీ షో 'బిగ్‌బాస్ తెలుగు' సీజన్ 10కు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే విజయవంతంగా తొమ్మిది సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో, ఇప్పుడు మరింత గ్రాండ్‌గా పదో సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన ప్రోమోతో షోపై అంచనాలు మరింత పెరిగాయి. పలు సీరియల్స్ ద్వారా ప్రేక్షకులకు దగ్గరైన పల్లవి గౌడ, తన అందం, నటనతో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. సోషల్ మీడియాలో కూడా ఆమెకు భారీ స్థాయిలో అభిమానులు ఉన్నారు.దీంతో ఈసారి బిగ్‌బాస్ హౌస్‌లో పల్లవి గౌడ కనిపించే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు జోరుగా ప్రచారం అవుతున్నాయి. ఆమె ఎంట్రీ ఇస్తే షోకు గ్లామర్‌తో పాటు మంచి ఫాలోయింగ్ కూడా దక్కే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు.

# 'పెద్ది'కి మళ్లీ రిపేర్లు – కొత్త వెర్షన్ సిద్ధం!



సెకండాఫ్‌లో కీలక మార్పులు,దమెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ, సినిమా కంటెంట్ విషయంలో వచ్చిన విమర్శలను మేకర్స్ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చిన నేపథ్యంలో దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని మరింత మెరుగుపరచే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు గురయ్యాయి. హీరోయిన్‌ను చూపించిన తీరు, కొన్ని షాట్లపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో దర్శకుడు బుచ్చిబాబు క్షమాపణలు చెబుతూ ఆ సన్నివేశాలను తొలగించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం థియేటర్లలో ఆ మార్పులతో కూడిన వెర్షన్ ప్రదర్శితమవుతోంది. అయితే తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది'లో మార్పులు అక్కడితో ఆగలేదని తెలుస్తోంది. ముఖ్యంగా సెకండాఫ్ నిడివి, కథనం వేగంపై ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను దృష్టిలో పెట్టుకుని మరిన్ని ఎడిటింగ్ మార్పులు చేయాలని చిత్రబృందం నిర్ణయించినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో సెకండాఫ్‌లో వచ్చే కొన్ని ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌ను తగ్గించి, వాటి స్థానంలో రామ్ చరణ్ మరియు జగపతి బాబు పాత్రల మధ్య భావోద్వేగపూరిత సన్నివేశాలను జోడించే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని సమాచారం. ఈ మార్పులతో కథ మరింత బలంగా, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ, సినిమా కంటెంట్ విషయంలో వచ్చిన విమర్శలను మేకర్స్ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చిన నేపథ్యంలో దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని మరింత మెరుగుపరచే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. భావోద్వేగంగా కనెక్ట్ అవుతుందని భావిస్తున్నారట. అలాగే సినిమాలోని కొన్ని నెమ్మదిగా సాగిన భాగాలను కత్తిరించి, కథనాన్ని మరింత రేసీగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రేక్షకుల దృష్టిని నిలబెట్టేలా సెకండాఫ్‌ను మరింత గ్రిప్పింగ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ మార్పులు చేస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఎడిటింగ్ పనులు పూర్తయిన తర్వాత చిత్రానికి మళ్లీ సెన్సార్ అనుమతి తీసుకుని, కొత్త వెర్షన్‌ను థియేటర్లలో ప్రదర్శించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. వీలైనంత త్వరగా, ముఖ్యంగా వచ్చే వీకెండ్‌కు ముందే ఈ అప్‌డేటెడ్ వెర్షన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, మిశ్రమ టాక్ వచ్చినప్పటికీ 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు నమోదు చేస్తూ ముందుకు సాగుతోంది. ఇప్పుడు ఈ కొత్త మార్పులు సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తాయా? కలెక్షన్లపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.